# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 1, మార్చి 2025 | 16 పేజీలు




## లక్ష్యానికి అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి చేయాలి



16లో.. హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్

2 లో..



## రమణీయంగా దుబ్బరాజన్న రథోత్సవం

**అశేష భక్తజనుల మధ్య కొనసాగిన ఆదిదేవుని రథోత్సవం**

**ఘనంగా రథం ముందు రథాంగ బలిహరణ, దిష్టికుంభం**

సారంగాపూర్ ప్రభాతవార్త: తెలంగాణ లో రెండవ అతి పెద్ద శైవ క్షేత్రం దుబ్బరాజన్న క్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవంలో భాగంగా ఆలయంలో ప్రణవనాధంతో ప్రతిధ్వనించాయి. మదిమదిలో ఓంకార ధ్వానంతో ఆలయం చుట్టూ భక్తులు పరమశివుడికి వినిపించేలా ఓం నమః శివాయ, శంభోశంకర, హరహర మహాదేవ అంటూ డమరుక నాథాలు, ఓంకార ధ్వానాలు నినాదిస్తూ భక్త జనం మండలంలోని పెంబట్ల కోనాపూర్ గ్రామంలో స్వయంభూగా వెలిసిన దుబ్బరాజన్న క్షేత్రంలో ఉప్పొంగిని భక్తి పారవశ్యం, దుబ్బరాజన్న రథోత్సవం.. అశేష భక్త జనం ఓం నమః శివాయ అంటూ పంచాక్షరి ప్రణవకారం చేస్తుండగా దుబ్బ రాజన్న ఆలయం ముందు పార్వతీ పరమేశ్వరులు రథంపై భక్తులకు దర్శనమిచ్చారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు... ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అదనపు ఎస్పి భీమ్ రావు ల తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు.


2వ పేజీలో...

- ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి
- పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు
- సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి
- ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్
- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

## రేకుర్తి కాళోజి నగర్లో దొంగల పహారా

**పెట్రోలింగ్ మరిచిన కొత్తపల్లి పోలీసులు**

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: శాంతి భద్రతల పరిరక్షణలో విధులు నిర్వర్తించే పోలీసులకు అన్ని సౌకర్యాలు కల్పించిన విధులు నిర్వర్తించడంలో నిరక్ష్యం వీడటం లేదు. నిరంతర గస్తీ నిర్వహించేందుకు వాహనాలు సమకూర్చిన గత కొన్ని నెలలుగా పెట్రోలింగ్ మాటే మరిచారు. ఫలితంగా రోజుకోచోట దొంగతనాలు జరుగుతున్న కేసులు నమోదవుతున్న నిందితులను పట్టుకోవడం, వివరాలు బయటకు తెలిస్తే పోలీస్ శాఖ పరువు దిగజారుతుందని వివరాలు బయటకు కూడా చెప్పడం లేదు.



2 లో..

## ప్రభుత్వ హామీలపై నిలదీయండి..



16లో..

రాబోయే ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించుకుంటా.. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నేను నిలదీయడం కాదు.. నేను మాత్రమే ఎమ్మెల్యేను కాను, నన్ను కష్టపడి గెలిపించుకున్న మీరంత...

## గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం



16లో..

స్పెషల్ డ్రైవ్ ద్వారా స్కానింగ్ కేంద్రాల తనిఖీ డిఎంఅండ్‌హెచ్ఓ. డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ క్రింద తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం1994 పరిధి జిల్లా అడ్వైజరీ కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ టీం ద్వారా తనిఖీ చేస్తామని తెలిపారు. స్పెషల్ టీంలో గైనకాలజిస్ట్ ప్రోగ్రాం అధికారి, మహిళా తహశీల్దార్, మహిళా పోలీస్ అధికారి, సఖి కన్సల్టెంట్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని అన్నారు.

# రమణీయంగా దుబ్బరాజన్న రథోత్సవం

మొదటి పేజీ తరువాయి..

మహాశివరాత్రి బ్రహ్మోత్సవంలో భాగంగా పెంబట్ల కోనాపూర్ గ్రామంలో శుక్రవారం దుబ్బరాజేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండగగా సాగింది. సుమారు 2 లక్షకు పైగా భక్తులు వేడుకలు వీక్షించి దుబ్బ రాజన్నకు నీరాజనం సమర్పించారు. దుబ్బరాజన్న బ్రహ్మోత్సవంలో భాగంగా శుక్రవారం చివరి రోజు కావడంతో ఆలయంలో అశేషభక్త జనం మధ్య ఆలయం కిక్కిరిసి పోయింది. , గజస్థూలం, బెల్లం మొక్కులు, కోడె మొక్కులు తదితర పూజలు భక్తులు నిర్వహించారు.

### రథోత్సవ ప్రాముఖ్యత...

దుబ్బరాజన్న రథోత్సము అంబరాన్ని అంటింది. ఉదయం స్వామివారిని, రథాన్ని వివిధ రకాల పూలమాలలతో పసుపు కొమ్ములతో మొక్కజొన్న కర్రలతో, గుమ్మడికాయలతో స్వామివారి రథము ను అలంకరించారు. రథం ముందు బలిహరణ నవగ్రహ బంధన, దిష్టికుంభము , తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కైలాసం, శ్రీహరి శర్మ, చంద్రశేఖర శర్మ, గోవర్ధన శర్మ, సాగర్, మధుకర్, సత్యనారాయణ అర్చకులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న ప్రత్యేక వేషధారణ...

ప్రత్యేక వేషధారణతో రిటైర్డ్ పోలీసు అధికారి అందర్నీ అక్కట్టుకున్నారు శివుడి వేషం లో,కాగడాలతో, కోలాటాలతో, పోతురాజు నృత్యాలతో, ఒగ్గు కళాకారుల విన్యాసాలతో భక్తులను అలరించారు. రథం ఆలయం నుండి బయట ఆలయం చుట్టూ శోభాయానం నిర్వహించారు. దీన్ని అశేషభక్తజనం ఆలయం చుట్టూ ఉండి వీక్షించారు. తిరిగి రథాన్ని ఆలయం ముందర కి స్వామివారిని తీసుకువచ్చారు. రథం ముందుకు. కథలదానికి గట్టి బందోబస్తు చర్యలు భక్తులకు ఇబ్బంది. కలుగకుండా రూరల్ సిఐ కృష్ణా రెడ్డి ఎస్సై దత్తాద్రి తదితరులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త పొరండ్ల శంకరయ్య, ఖకార్యనిర్వాహణాధికారి వడ్లూరి అనూష , తహసీల్దార్ జమీర్ ,మాజీ ఎంపిపి కోల జమున, మాజీ సర్పంచ్లు బొద్దుపెల్లి రాజన్న, జమున రాజిరెడ్డి,శేఖర్ గౌడ్ ఆలయ అధికారులు రజనీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.







# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి..

పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సందే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు.

పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25!! మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10!! ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25!! రాయితీ పొందాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ, మార్చి 5,2025 నుంచి మార్చి 25, 2025 వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు.ఇంటర్ పరీక్షలు ఉ. 9.00 నుండి మ.12.00 వరకు పరీక్షలు జరుగుతాయని, ఇంటర్ మొదటి సంవత్సరం లో 7073 మంది, రెండవ సంవత్సరం లో 7377 మొత్తం 14450 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఇందుకు గాను 28 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 27369 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అందులో 1714 దరఖాస్తులు ప్రాసెస్ చేయబడి నవని ఇంకను 22519 దరఖాస్తులు పెండింగ్లోగలవని తెలిపినారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి నారాయణ , జిల్లా విద్యాశాఖ అధికారి రాము,ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం,అబ్బుర పరిచిన విద్యార్థుల ప్రదర్శనలు

**ఎండపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని గుల్లకోట లోని ప్రాథమిక పాఠశాలలో నోబెల్ బహుమతి గ్రహీత సర్ చంద్ర శేఖర వెంకట రామన్( సివి రామన్) జన్మ దినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, పాఠశాల విద్యార్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు చందూరీ రాజిరెడ్డి,ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చందూరీ రాజిరెడ్డి మాట్లాడుతూ. భవిష్యత్ తరాలకు ఎదురయ్యే సవాళ్లను ధీటుగా ఎదుర్కోవాలంటే కేవలం అది సైన్స్ ద్వార నూతన ఆవిష్కరణల తోనే సాధ్యమని "కరోనా లాటి కష్ట కాలంతో సమస్త మానవాళిని కాపాడింది సైన్స్ మాత్రమేనని మూఢ నమ్మకాలను వదిలి పెట్టాలని విద్యార్థులకు తెలిపారు.విద్యార్థులు కూడా అంతటి ప్రతిభా పాటవాలతో విజ్ఞానాన్ని మెరుగు పరుచుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ ప్రదర్శనను గ్రామ మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి ఎండపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రారంభించారు. ,సహాయ కార్యదర్శి కుమారస్వామి అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయ బృందం రమాదేవి నరేష్ క్రిష్టారెడ్డి ప్రశాంత్ ,శిరీష తదితరులు, పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాలు అదుపు. సిఐ రామ్ నర్సింహారెడ్డి

**ధర్మపురి ప్రభాతవార్త**

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపులో ఉంటాయని స్థానిక సీఐ రాంనర్సింహారెడ్డి అన్నారు. ధర్మపురి పట్టణంలోని మజీద్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జామ మసీదులో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను శుక్రవారం సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు, మసీదులు, పబ్లిక్ తిరిగే ఇతర ప్రదేశాల్లో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలతో నేరాలు అదుపులో ఉండడమే కాకుండా నేరాలు జరిగినప్పుడు వాటిని సులువుగా చేదించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉదయ్ కుమార్, ముస్లిం మైనారిటీ కమిటీ నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేకుర్తి కాళోజి నగర్లో దొంగల పహారా

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కేంద్రాన్ని అనుకొని ఉన్న కొత్తపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు అధికారులు కూడా నిర్లక్ష్యానికి నిలువెత్తుగా నిలుస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆసిఫ్ నగర్ బావుపేట ప్రాంతాల్లో జరిగిన దొంగతనాల్లో కనీసం కేసులు నమోదు చేయని కొత్తపెల్లి పోలీసులు తాజాగా పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో ఉన్న కాళోజీ నగర్లో దొంగలు రాత్రిపూట దర్జాగా పహార కాస్తూ తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. కాళోజీ నగర్ లోని అక్షయ కాలనీలో ఓ ఇంట్లో చోరీకి పాల్పడ్డ దుండగులు దర్జాగా పోలీస్ పెట్రోలింగ్ మాదిరిగా వచ్చి ఇండ్లన్నీ పరిశీలించి తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. ఇవన్నీ ఆ కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలు రికార్డు అయింది. అదే సీసీ కెమెరాలు పరిశీలిస్తే కనీసం ఒక్కసారి కూడా పెట్రోలింగ్ సిబ్బంది అటువైపుగా పెట్రోలింగ్ నిర్వహించిన ఆనవాళ్లు లేవు. కొత్తపెల్లి మండల కేంద్రం ఏర్పాటు చేసి అక్కడ ఏర్పాటు చేయాల్సిన పోలీస్ స్టేషన్ చింతకుంట, రేకుర్తి మధ్య ఓ ప్రైవేటు భవనంలో కొనసాగిస్తుండగా స్టేషన్ పరిధిలో అత్యధిక ఆదాయ వనరులు కలిగిన గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. క్వారీలలో వందలాదిమంది కార్మికులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా పనిచేస్తుండగా నేరాలు రోడ్డు ప్రమాదాలు అక్కడ సర్వసాధారణం. అటువంటి ప్రాంతంలో శాంతిభద్రతల కోసం ఏర్పాటుచేసిన పోలీస్ స్టేషన్లో సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా రోజుకోచోట నేరాలు జరుగుతున్న పనితీరులు మాత్రం మార్పు రావడం లేదు. స్టేషన్ అధికారి కంటే సిబ్బంది పెత్తనమే ఎక్కువ అయిందన్న విమర్శలు కూడా ఉన్న విధులు నిర్వర్తించాల్సిన ఆ సిబ్బంది విధి నిర్వహణను మరిచి ఏం చేస్తున్నారో నన్న విషయం ప్రశ్నార్థకంగా మారింది. విలేజ్ పోలీస్, విజిబుల్ పోలీస్ మాట అటు ఉంచితే నేరాలు పెరిగిపోతున్న కనీసం పెట్రోలింగ్ కూడా నిర్వహించలేక పోలీసులు చేతులెత్తేసారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నేరం జరిగిన విషయం స్థానికులకు తెలపడం ద్వారా అప్రమత్తం చేసే అవకాశం ఉన్న బయటకు తెలిస్తే శాఖ పరువు పోతుందని కనీసం ప్రసార సాధనాల ద్వారా కూడా అప్రమత్తం చేయలేని దుస్థితి నెలకొంది.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**బుగ్గారం ప్రభాతవార్త ఫిబ్రవరి 28 :**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఎంపీ యుపిఎస్ చిన్నాపూర్, మద్దునూర్ లోప్రభుత్వ పాఠశాలలో, బుగ్గారం కళ్యాణి విద్యాలయంలో చదువుతున్న వివిధ తరగతుల విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్ వర్క్స్ గ్రామస్తులను మరియు పిల్లల తల్లిదండ్రులను ఎంతగానో ఆకర్షించాయి. సైన్స్ డే లో భాగంగా వివిధ తరగతుల విద్యార్థిని విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్స్ ప్రాజెక్ట్ వర్క్ లలో రెస్పిరేటరీ సిస్టం వాటర్ ప్యూరిఫై సిస్టం,సౌండ్ ఫంక్షన్స్, అదేవిధంగా వాటర్ సైకిల్ ,చేపల ఎక్వేరియం తదితర ప్రాజెక్టు వర్కులను చూసిన తల్లిదండ్రులు గ్రామస్తులు పూర్వపు విద్యార్థినీ విద్యార్థులు పిల్లల ప్రతిభ పాటవాలను చూసి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థుల ప్రతిభ పాట వాలకు ప్రోత్సాహక బహుమతులను ఇదే పాఠశాలలో పూర్వం చదివి వెళ్లిన కొంతమంది విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు షబానా సుల్తానా, త్రితేజ,సురేష్ చంద్ర ,మాడూరి శ్రీనివాస్, రొట్టె శ్రీనివాస్, కల్పన, అమూల్య, పోచయ్య లతోపాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పూర్వపు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు సీసీ కెమెరాల దోహదం

**గొల్లపెల్లి ప్రభాత వార్త :**

నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పరచుకోవాలని ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి అన్నారు. ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నేను సైతం కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధర్మపురి సిఐ రామ్ నరసింహా రెడ్డి,ఎస్ ఐ చిర్ర సతీష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాల ప్రాంతాలు, దుకాణ సముదాయాలు,గృహాలలో సీసీ కెమెరాలు ఏర్పరుచుకోవాలని నేర నియంత్రణలో దోహదపడతాయన్నారు. ఆలయంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషిచేసిన చైర్మన్ దాసరి తిరుపతి గౌడ్,వైస్ చైర్మన్ సింగారపు కొమురయ్య లను సీఐ,ఎస్ఐ లు అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నక్క కొమురయ్య, సికినికాంతం నాగయ్య , గంధం నర్సయ్య ,అల్లాడి వేణు, అల్లాడి గోపి ,గట్ల శ్రీధర్ ఆలయ అర్చకులు బజరంగం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు

**ధర్మపురి ప్రభాతవార్త :**

ధర్మపురి మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకల్ని శుక్రవారం మేరు సంఘం సభ్యులు నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా తమ కులవృత్తిని కొనసాగిస్తున్న సీనియర్ సిటిజన్లైన కొత్తకొండ రాములు, రాపర్తి రాములు , కొత్తకొండ నర్సయ్యలను పలువురు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘ కార్యవర్గ సభ్యులు రాపర్తి మహేందర్ కొత్తకొండ రాజ్ కిరణ్ , రామగిరి నరేష్ , గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో తుంగూరు జై గణేష్ యూత్ సభ్యులు

### జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు

ప్రభాతవార్త బీర్పూర్.




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవం జరుగుతున్న వేళ భక్తుల సౌకర్యార్థం తుంగూరు గ్రామ జై గణేష్ యూత్ సభ్యులు తోటి మిత్రుడు యూత్ సభ్యుడైన చెప్యాల సునీల్ కీర్తిశేషులు కావడంతో తమ స్నేహితుని జ్ఞాపకార్థం గుర్తు చేసుకుంటూ భక్తుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. అపర భగీరథులుగా మారి భక్తుల దహార్తిని తీర్చేందుకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేసిన చోట గుట్టపైన భక్తులకు తాగునీరు అందజేసి చుట్టుపక్కల గ్రామాల యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి కార్యక్రమాలు ఉన్నా సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడు ముందు ఉంటామని భగవంతుని సేవ చేసుకోవటం దేవుడు మాకు కల్పించిన అదృష్టమని ఎంతో దూరం నుండి భక్తులు గుట్ట పైకి వచ్చి దాహంతో ఇబ్బంది పడకూడదని చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ ప్రాణ స్నేహితుడైన మిత్రుడు యూత్ సభ్యుడు తమ నుండి దూరమైన అతని జ్ఞాపకాలు మా వెన్నంటి ఉన్నాయని అతని గుర్తుగా చలివేంద్రం ఏర్పాటు చేశామని మిత్రుడు కూడా గతంలో సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందు ఉండేవాడని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసి భక్తుల దాహార్తిని తీర్చిన జై గణేష్ యూత్ సభ్యులను బీర్పూర్ మండల చుట్టుపక్కల గ్రామ ప్రజలు తుంగూరు గ్రామ ప్రజలు భక్తులు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రశంసలతో అభినందించారు. చివరి రోజైనా రథోత్సవం రోజు అర్చకులు యూత్ సభ్యులకు తం చేసిన సేవలకు గాను సన్మాన కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనం అందించి భవిష్యత్తులో మరెన్నో మంచి కార్యక్రమాల్లో సేవా కార్యక్రమాల్లో గుడికి సంబంధించిన దైవ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆశీర్వదించారు.

## మార్చి 28 న చలో ఢిల్లీ కి పిలుపు

### జగిత్యాలలో ఏఐటీయూసీ పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మార్చి 28న ఏఐటీయూసీ చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మాడిశెట్టి కిరణ్ పిలుపునిచ్చారు. జగిత్యాలలో శుక్రవారం చలో పార్లమెంటు పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టంలో నిబంధనలు ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్పులు చేసుకునే నిబంధనలు ఉన్నాయని తెలిపారు.నష్టపరిహారంతో పాటు, 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్, వలస కార్మికులు (ఒక రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాల్లో పనిచేయు వారికి) దేశంలో ఎక్కడైనా వర్తించే విధంగా గుర్తింపు కార్డులు ఉండాలని, సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలన్నారు.ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మార్చి 28న చలో ఢిల్లీ" కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరండని ఏఐటీయూసీ పిలుపు నిచ్చారు., జిల్లా సెక్రటరీ రామిల్ల రాంబాబు, సలహా దారు మునిగిరి హన్మంత్, సహాయక కార్యదర్శి మల్లారపు నర్సయ్య, ఉపాధ్యక్షుడు మామిడి రాజన్న, క్యాషియర్ పూదరి మల్లేశం, ప్రవీణ్, పనగంటి మల్లారెడ్డి, సతీష్ రావు, వెన్న మహేష్, అంది ప్రశాంత్,వెన్న మనీతేజ, రంజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## కన్నుల పండుగగా తుంగూరు శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి రథోత్సవం

### శివనామస్మరణతో మార్మోగిన గుడి పరిసరాలు

ప్రభాతవార్త బీర్పూర్.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవ వేడుకలు ఈరోజుతో ముగిసాయి. చివరి రోజు అయిన రథోత్సవ వేడుకను కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి రథోత్సవ వేడుకలకు అశేష జనవాహిని చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు హాజరు కావడంతో గుట్ట కింది పరిసరాలు కిక్కిరిసిన జనంతో నిండిపోయారు. అశేష భక్త జనం శివనామస్మరణతో ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర అంటూ శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి గోవిందా గోవిందా అంటూ భగవాన్ నామస్మరణతో గుట్టలలో ధ్వనించాయి. శివపార్వతులు అలంకరణతో రథంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని రథాన్ని వివిధ రకాల పూలమాలతో అలంకరణ చేసి గుట్ట కింది స్వామి వారి పూర్వపు కోనేరు మర్రిచెట్టు వద్దకు రథంపై ఊరేగిస్తూ తీసుకొచ్చారు. స్వామివారి రథాన్ని తమ భుజాలపై మోయటానికి భక్తులు ఒకరికొకరు పోటీపడి ఓం నమః శివాయ అనే నామస్మరణతో ముందుకు కదిలారు. అశేష జనవాహిని మధ్య మర్రి చెట్టు నీడలో స్వామివారి పూజలు నిర్వహించి మరల గుట్టపైకి స్వామివారిని చేర్చడం ద్వారా రథోత్సవం కార్యక్రమం ముగించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొల్మూరి ప్రభాకర్, మాజీ సర్పంచ్ శ్రీమతి జితేందర్, మాజీ ఎంపిటిసి మల్లీశ్వరి తిరుపతి, బిజెపి మండల అధ్యక్షులు ఆడెపు నరసయ్య, మరియు గడిపల్లి గంగాధర్, మ్యడ సుధాకర్, మ్యడ మల్లేష్, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు తుంగూరు గ్రామ జై గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా అదన కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ముస్లింల పర్వదినం రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారు పవిత్ర రంజాన్ మాసంకు సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయుటకై కో ఆర్డినేషన్ శాంతి కమిటీ సమావేశంకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అధ్యక్షత వ్యహిస్తూ సంబంధిత జిల్లా అధికారులకు తగు చర్యల నిమిత్తం ఆదేశాలుయి జారీచేయడం జరిగింది. ఇందులో బాగంగా పారిశుధ్యం, మంచినీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా, లా ఆర్డర్, శాంతి భద్రతలు మరియు ట్రాఫిక్ నిబంధనలు ఈద్గల ధగ్గర తగు ఏర్పాట్లు మరియు ముస్లిం మైనారిటీ పెద్దలు సూచించిన అభ్యర్థనలను తగు చర్యలు తీసుకొనుట కొరకు సంబందిత జిల్లా అధికారులను ఆదేశించినారు మరియు జిల్లాలో అత్యవసర సేవల కొరకు టోల్ ఫ్రీ నెం.9666234383 ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్.ఎస్.చిత్రు, జెడ్.పి సిఈఓ గౌతమ్ రెడ్డి, అధనపు ఎస్.పి. భీమ్ రావు, ఆర్డీఓ లు, డిఎస్పి లు, మున్సిపల్ కమిషనర్లు మరియు సంబందిత జిల్లా అధికారులు ఇట్టి సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

### ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం

### అవసరం ఉన్న విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

### పొలం బాట కార్యక్రమంలో సత్ఫలితాలు

### జగిత్యాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలియా నాయక్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగ దారులందరికి మరింత చేర్కువ వారికి వినూత్న సేవలు అందిస్తున్నామని జగిత్యాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలియా నాయక్ శుక్రవారం పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా వినియోగదారులకు మరింత చేర్కువై వారి సమస్యల పరిష్కార దిశగా విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం పెట్టామని , అలాగే కన్స్యూమర్ రిసెప్షన్ డెస్క్ కూడా వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కరించడానికి అన్ని సర్కిల్ , డివిజన్ , సెక్షన్ ఆఫీస్ లలో అమలు చేస్తున్నామని తెలిపారు . ఈ కార్యక్రమం వలన నేరుగా వినియోగదారుల సమస్యలు తెలుసుకొని సమస్య తీవ్రతను బట్టి అప్పటికప్పుడే లేదా సమయం తీసుకొని పరిష్కరించడానికి దోహద పడుతుందని తెలిపారు . అలాగే వారితో సత్ సంబంధాలు మెరుగు పడుతాయని అన్నారు . రైతుల సమస్యలను విని వారి సమస్యలను పరిష్కరించడానికి "విద్యుత్ అధికారుల పొలం బాట " కార్యక్రమాన్ని చేపట్టామని ఈ కార్యక్రమం మంచి సత్ఫలితాలు ఇస్తుందని చెప్పారు . ఇందులో వంగిన పోల్ లు , లూజ్ లైన్లు , మధ్య స్తంబాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు . భారీ వర్షాలకు , ఈదురు గాలులకు , సాంకేతికంగా విద్యుత్ సమస్యల వలన ఏర్పడే అంతరాయాలను తగ్గించడానికి, ఈ ఆర్ టి (ఎమర్జెన్సీ పవర్ రీస్టోర్ టీం) వాహనాలను వాడుతున్నామని , ఇందులో సంబంధిత మెటీరియల్ అంత ఉంటుందని , జీపిఆర్ఎస్ కూడా ఏర్పాటు చేశామని లొకేషన్ పరంగా వేగంగా వెళ్లి పరిష్కరించేందుకు ఎంతగానో ఈ ఈ ఆర్ టీ (ఎమర్జెన్సీ రీస్టోర్ టీం) వాహనాలలు ఉపయోగ పడుతున్నాయని తెలిపారు . జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా సర్కిల్ లోని డి..ఈ టెక్నికల్ అధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించామని , వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం కలిపించి వినియోగదారుల్లో చైతన్యం కలిపిస్తున్నారని వివరించారు . రైతులు , వినియోగదారులు ఎట్టి పరిస్థితిల్లో సంస్థ చేయవలసిన విద్యుత్ పనులు చేయకూడదని 1912 ద్వారా సేవలు పొందవచ్చని కోరారు . విద్యుత్ సరఫరాలో సాంకేతికంగా సమస్యలు ఉత్పన్నం అయినప్పుడు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించడానికి 33/11 కెవి ఇంటర్ లింకింగ్ లైన్లు ఏర్పాటు చేశామని చెప్పారు . పాత సబ్ స్టేషన్లను పున్నరుద్దరిస్తున్నామని అన్నారు . సుదూరమైన లైన్ల మధ్యలో ఎబి స్విచ్ లు పెడుతున్నామని , ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లు కూడా పెట్టామని తద్వారా అంతరాయాలు త్వరిత గతిన గుర్తించి పున్నరుద్దరిస్తున్నామని తెలిపారు . వినియోగదారునికి కొత్త సర్వీసుల మంజూరులో ఏదైనా కారణం చేత దరఖాస్తును తిరస్కరించకుండా వినియోగదారుడు తగు విధంగా స్పందించడానికి మరొక అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు . వివిధ కారణాల వలన డిపార్ట్మెంట్ రూల్ కు లోబడి కొత్త సర్వీసుల మంజూరు ఆలస్యం కాకుండా ఉండేందుకు వినియోగదారునికి దరఖాస్తు చేసుకున్న దాన్కిపై మెసేజ్ రూపకంగా ప్రతి ఒక్క దశలో వెళ్తుందన్నారు. సాంకేతిక పరంగా మరెన్ని అంశాలు జోడించి ఈజీ ఎన్పీడీసీఎల్ యాప్ ను రూపొందించడం జరిగిందని , వినియోగదారుల సౌకర్యార్థం 19 ఫీచర్లతో టి సి ఎన్ పి డి సి ఎల్ యాప్ ఉందని అన్నారు . వినియోగదారులు తమ నెల వారి బిల్లులను టిజిఎన్పిడిసిఎల్ యాప్ డౌన్ లోడ్ చేసుకొని చెల్లించవచ్చని పేర్కొన్నారు . ఈ యాప్ చాల సురక్షితం , సులువుగా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని చెప్పారు . కేవలో రెండు నిమిషల్లో ఆన్ లైన్ ద్వారా చెల్లించవచ్చని అన్నారు . రైతులకు నూతన సర్వీసుల మంజూరు విషయంలో సులభతరంగా అర్థమయ్యే రీతిలో ఉండేందుకు ఎస్టిమేట్ కు సంబంధించిన మెటీరియల్స్ తాలూకు వివరాలు, స్కెచ్ (నక్ష) అన్ని ఇప్పటి నుండి తెలుగులో అందిస్తున్నామని వివరించారు. వినియోగదారులకు నిరాటంకంగా విద్యుత్ సరఫరా అందించడానికి ఆహర్నిశలు శ్రమిస్తూ , వారి మరిన్ని ఉన్నత సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు . ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని కోరారు.

## జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్న శ్రీ సరస్వతి విద్యా మందిర్

భీమారం, ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. సేవ్ వాటర్, వాటర్ ఫిల్టరేషన్ బెడ్ ప్రాజెక్టు, ఫొటో సింథసిస్ ఇంకా అనేక రకమైన ప్రాజెక్టులు తయారుచేసి పాఠశాల పిల్లలందరికీ ఆ యొక్క ప్రాజెక్టు యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. పిల్లలందరూ చాలా ఆసక్తిగా ప్రాజెక్టును చూసి వారి వారి యొక్క అనుభూతుల్ని పంచుకున్నారు. ఈరోజు సర్ సీవీ రామన్ ఎఫెక్ట్ కాంతి పుంజమును కనుగొన్న రోజు కనుక ఈ రోజును జాతీయసైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. మనకు సైన్స్ ఎంతో దోహదపడుతుందని, ఈ సైన్స్ ద్వారా మనకు ఎన్నెన్నెన్నో ఎన్నో కొత్తవిషయాలు కనుగొంటూ శాస్త్రవేత్తలు మనకు తెలియజేస్తున్నారని, మీరుకూడా ఒక విశయాన్ని పరిశీలిస్తూ దానిని అన్వేషిస్తూ మీ ఆలోచనకిని పెంచుతూ మీరుకూడా భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలు అవ్వాలని కోరుకుంటున్నామని ప్రిన్సిపాల్ దాసరి పరంధామ్ మరియు కరస్పాండెంట్ తోగిటి జగదీశ్వర్ తెలియజేశారు. దీనిలో పాఠశాల ఉపాధ్యాని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

మేడిపల్లి , ప్రభాతవార్త



పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ 2024 మార్చి నెల నుండి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అయిన గ్రాటివిటీ , కమ్యుటేషన్ ,జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్ , సంపాదిత సెలవుల పేమెంట్స్ కొరకు నెలల తరబడి వేచి చూడవలసి వస్తుంది అని వెంటనే చెల్లించాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యల్లా అమర్నాథ్ రెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్ కల్వకోట లో పనిచేస్తున్న అందె రాజేంద్రప్రసాద్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గారి పదవి విరమణ కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న డిఏలు పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని వారి కోరారు 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని వారు కోరారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది ఉద్యోగ నిర్వహణలో చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెడతాయరన్నారు. ఈ సందర్బంగా వారు రాజేంద్రప్రసాద్ విధి నిర్వహణలో ఎంతోమంది పేద విద్యార్థులకు దిశా నిర్దేశం చేసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దారని వారన్నారు. అనంతరం రాజేంద్రప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్ మేడిపల్లి. కోరుట్ల కథలాపూర్ మండల విద్యాధికారులు లక్ష్మి నరసయ్య, నరేష్ శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లేశం రాజేందర్ మాజీ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిలు పాల్గొన్నారు

## భీమారం మండల కేంద్రం లో ఘనంగా భీమేశ్వర స్వామి

జాతభీమారం, ప్రభాతవార్త;

జగిత్యాల జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని పురాతన స్వయంభుగా వెలిసిన శ్రీ భీమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివరాత్రి రోజున ప్రారంభమైై మూడు రోజులపాటు సాగే పూజా కార్యక్రమాలు అర్చకులు, గోపాలకృష్ణ శర్మ, అశోక్ శర్మ, వినయ్ శర్మ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ పురాతన భీమేశ్వర ఆలయ కార్యక్రమంలో గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శానిగరపు స్వామి, వైస్ చైర్మన్ నల్ల గణేష్, కోశాధికారి ఐలేటి సతీష్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు, రఘు, ఉప సర్పంచ్ బస్వరాజుల రాజు, బక్కూరి నరేష్, ధ్యవనపెల్లి సుధీర్, రాకేష్, సంజీవ్, ప్రశాంత్, ప్రకాష్, స్వామి రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చికెన్ తినడం వల్ల ఎలాంటి అనారోగ్యాలు రావు

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా బ్లడ్ ఫ్లూ పై ప్రజల్లో ఉన్న అపోహాలను తొలగించేందుకు వెంకాబ్ చికెన్ వెంకటేశ్వర ఆర్చరీస్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ మెట్పల్లి రోడ్డు లో గల సారధి చికెన్ సెంటర్ లో శుక్రవారం చికెన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనీల్ చికెన్ పచ్చడి, చికెన్ పకోడీ, చికెన్ ఫ్రై రూపకంగా తయారు చేసిన వస్తువులతో పాటు బాయిల్డ్ ఎగ్ లను ప్రజలకు అందించి, ఆయన మాట్లాడుతూ చికెన్ ఒక పౌష్టికాహారం అని దాని తినడం వల్ల ఎలాంటి అనారోగ్యం రాదన్నారు. అది ఉడికించే సమయంలోనే దానిలో ఉన్న బ్యాక్టీరియాలో మరణిస్తాయని అవి తినడం వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగవున్నారు. ప్రజలు అపోహాలను తొలగించుకొని చికెను తినాలన్నారు. సుమారు 2 క్వింటాళ్ల చికెన్ ను చికెన్ పచ్చడి చికెన్ పకోడీ చికెన్ ఫ్రై రూపకంగా తయారు చేసి వాటితోపాటు బాయిల్డ్ ఎగ్ లను కూడా స్నాక్స్ రూపకంగా అందించినట్లు వెంకాబ్ చికెన్ వెంకటేశ్వర ఆచరీస్ ఆర్మూర్ బ్రాంచ్ మేనేజర్ భగవాన్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సారధి చికెన్ సెంటర్ అధినేత పరుశురాం, వెంకాబ్ చికెన్ వెంకటేశ్వర ఆర్చరీస్ ఆర్మూర్ బ్రాంచ్ మేనేజర్ భగవాన్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసిన ప్రభుత్వానికి అభినందనలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేస్తున్నందుకు రైతులు చాలా ఆనందంగా ఉన్నారని పైడిమడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరిపెల్లి జనార్ధన్ అన్నారు. మండలంలోని పైడిమడుగు సహకార సంఘం ద్వారా గతంలో 501 టన్నుల యూరియా సరఫరా జరిగేదని, ఇప్పుడు 11 నెలల కాలానికి గాను 450 టన్నుల యూరియాసరఫరా చేయడం జరిగిందన్నారు.ఇంకా రానున్న రోజుల్లో యూరియా కూడా సరఫరా జరుగుతుందని అన్నారు కొందరు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని కానీ నిన్న విమర్శించిన రైతులే ఒక్కొక్కరు మూడెకరాల రైతు 39 బస్తాల ఏరియా తీసుకెళ్లారన్నారు. నాలుగు ఎకరాల రైతు 29 బస్తాల తీసుకెళ్లారని, ఒక ఎకరానికి మొక్కజొన్న కు మూడు బస్తాలు వాడాలని, వరి రెండు బస్తాలు యూరియా మాత్రమే రైతులు వినియోగిస్తారని ఎక్కువ మొత్తంలో యూరియా తీసుకొని మళ్లీ ప్రభుత్వాన్ని విమర్శించడం సరి కాదన్నారు. ఇకనైనా ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు అసిరెడ్డి రాజేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ ఎదండి మోహన్ రెడ్డి నరాల రాజశేఖర్ చిలువేరి సతీష్ తదితరులు ఉన్నారు


## శ్రీ సూర్యోదయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం లో ఘనంగా సైన్స్ ఫెయిర్

మెట్ పల్లి టౌన్ ప్రభాతవార్త



సూర్య దయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం మెట్పల్లి యందు శుక్రవారం సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించరు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ దొంతుల రాజకుమార్ డైరెక్టర్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ ప్రిన్సిపల్ విజయ కుమారి మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయుని బృందం పాల్గొన్నారు. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన లో బాగంగా వివిధరకాల రకాలు ప్రదర్శించారు విద్యార్థులు తాయారు చేసిన వాటిని క్లుప్తంగా వివరించారు ఇట్టి సైన్సు పెయిర్ లో విద్యార్థులు ప్రతిభను వెలిబుచ్చారు ఇట్టి సైన్సు పెయిర్ చూపరులను ఆకట్టుకుంది అనంతరం స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతం గా ఆలోచించి వివరించిన విదార్థాన్నీ కొనియాడారు ఇందులో పాల్గొన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## మనిషి మనుగడకు సైన్స్ కీలకం

### కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

మెట్ పల్లి,(ప్రభాతవార్త:




ప్రస్తుత మానవ జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో కీలకం అని, శాంతి పరిరక్షణ సిద్ధాంతాన్ని ఆమోదించిన రోజునే సైన్స్ దినోత్సవంగా పరిగణించడం జరుగుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా శుక్రవారం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్ పో కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ లో నేషనల్ సైన్స్ డే వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని,ప్రతి విద్యార్థికి ప్రాథమిక దశ నుంచి సైన్స్ పట్ల అవగాహన ఉండాలని అప్పుడే చదువులలో, ప్రయోగాలలో మంచి నైపుణ్యం కనబరుస్తారని అన్నారు.ఇలాంటి సైన్స్ డే కార్యక్రమంలో కాకుండా పాఠశాలలో, ఇంటిదగ్గర సొంతంగా ఆలోచిస్తూ సొంతంగా రూపకల్పనలు చేసే విధంగా విద్యార్థులు ఆలోచించాలని తెలిపారు.విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చీట్నేని రఘు, ఎంఈఓ చంద్రశేఖర్, పాఠశాల కరస్పాండెంట్ బృహమహర్షి, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు యువకులపై కత్తితో దాడి చేసిన పానీపూరి బండి నిర్వాహకుడు

### ఒక యువకునికి కత్తిపోట్లు, జగిత్యాల తరలింపు

కోరుట్ల, ప్రభాతవార్త



తన వ్యాపారానికి బండి అడ్డుగా ఉంది తీయాలని ఇద్దరు వ్యాపారస్తుల జరిగిన మాటల యుద్ధం కత్తిపోట్లకు దారితీసింది. వివరాల్లోకి వెళితే స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల హనుమాన్ వ్యాయామశాలలో పట్టణానికి చెందిన ముత్యాల రేవంత్, సుమంత్ లు అనే యువకులు బార్బర్ షాప్ నడుపుతున్నారు. ఆ బార్బర్ షాప్ కు వెళ్లే దారిలో జాతీయ రహదారిపై రాజస్థాన్ కు చెందిన ప్రేమ్ అనే యువకుడు పానీపూరి బండి నడుపుకుంటున్నాడు. తన వ్యాపారానికి పానీపూరి బండి అడ్డుగా ఉందని, అట్టి షాపును అక్కడ నుంచి తొలగించి వేరే వద్ద వ్యాపారం నిర్వహించుకోవాలని బార్బర్ షాపు నిర్వాహకుడు సూచించాడు. ఎన్నిసార్లు బండి తొలగించాలని ప్రేమ్ కు సూచించిన తొలగించకపోవడంతో శుక్రవారం ఉదయం ముగ్గురు యువకుల మధ్య మాట మాట పెరిగింది. దీంతో తీవ్ర ఘర్షణకు గురైన ప్రేమ్ పక్కనే ఉన్న కొబ్బరి బొండం షాపు నుంచి కత్తిని తీసుకువచ్చి రేవంత్ పై దాడి చేశాడు. ఈ దాడిలో రేవంత్ కత్తిపోటుకు గురికాగా సుమంత్ కు గాయాలయ్యాయి. గాయాల పాలైన రేవంత్ ను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి పంపించారు. ఊహించని సంఘటన మధ్య ప్రేమ్ కత్తితో దాడి చేయడంతో పక్కనే ఉన్న యువకులంతా పరుగులు తీశారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు. కత్తి పొట్లకు గురైన యువకుడు రేవంత్ కు ఎలాంటి ప్రాణాపాయం లేదు. ఇట్టి ఘర్షణలో పానీపూరి బండి నిర్వాహకుని ద్విచక్ర వాహనాన్ని తగలబెట్టినట్లు సమాచారం.

# జగిత్యాల జిల్లా లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 1928 వ సంవత్సరంలో సర్ సి వి రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్టు ను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా 1987 నుండి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు 2025 సంవత్సరానికి వికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్‌లో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం అనే అంశంగా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసే ఉద్దేశంతో ఈ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నాం. జిల్లా విద్యాశాఖాధికారి కె రాము ఆదేశానుసారం మన జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేశారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని వివిధ పాఠశాలలు జగిత్యాల, మోతే, బీర్పూర్, ఎదులింగంపేట, మైథాపూర్, తీర్మలాపూర్ , రాంసాగర్, మెట్లచిట్టాపూర్, బుగ్గారం, బ హషనరావుపేట్ , వర్శకొండ, వెంకట్రావుపేట నర్శింలపల్లి, మెట్ పల్లి, ఇటిక్యాల , రేగుంట, కోరుట్ల కండ్లపల్లి, ధర్మపురి , పైడిపల్లి , దొంతాపూర్, జగదేవ్ పేట, వెల్గటూర్ పాఠశాలల్లో వ్యాసరచన, సైన్స్ క్విజ్, చిత్రలేఖనం, సైన్స్ పుస్తక ప్రదర్శన , సైన్స్ పరికరాల ప్రదర్శన, సైన్స్ ప్రయోగాలు, ప్రాజెక్టుల ప్రదర్శన, శాస్త్రవేత్తల పై ఉపన్యాసాలు , విజ్ఞాన మేళ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## డబ్బు పొదుపులో మహిళల పాత్రే కీలకం

### ఆర్థిక క్రమశిక్షణతో కూడిన పొదుపే భవిష్యత్తుకు భరోసా

### అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. ల త

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



డబ్బు పొదుపులో మహిళల పాత్ర కీలకమని అదన పోలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా "ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు" నిర్వహిస్తున్న తరుణంలో శుక్రవారం జిల్లా లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ తమ ఆదాయ వ్యయాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎదుటి వారిని చూసి ఆడంబరాలకు పోయి తమ ఆర్థిక స్థోమతకు, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తున్నారని తద్వారా వాటి కోసం అప్పులు చేస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోయి సతమతమవుతున్నారని కొన్ని కొన్ని సందర్భాల్లో ఆర్థిక సమస్యలు ఆత్మహత్యలకు కూడా5దారి తీస్తున్నాయని ఆమె చెప్పారు. కాబట్టి ప్రతి వ్యక్తి తమ కుటుంబ బడ్జెట్ రూపకల్పన చేసుకోవాలన్నారు. తద్వారా తాము చేసే ఖర్చులు తగ్గించి పొదుపు చేయడానికి దోహదపడుతుందని ఆమె సూచించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సంపాదన ముఖ్యమే కానీ ఎంత సంపాదిస్తున్నమన్నది ముఖ్యం కాదని ఎలా ఖర్చు చేస్తున్నామన్నదే ప్రధానం అని.. దాని పైనే మన వ్యక్తిగత ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు పొదుపు చేయడానికి బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రభుత్వ రంగ సంస్థలను మాత్రమే ఎంచుకోవాలని అప్పుడే మీ పొదుపు డబ్బులకు సరైన భద్రత, భరోసా ఉంటుందని తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్యమ్మ, బిసి సంక్షేమ అధికారిణి సునీత, జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు

## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

ఇంటర్ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అలియామక్సూద్ అన్నారు. శుక్రవారం కళాశాలలో రెండవ సంవత్సర విద్యార్థినులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం లో వివిధ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి, బహుమతులు సాధించిన బాలికలకు అధ్యాపకులు ప్రశంసా పత్రాలు అందించి అభినంద్నిచారు. కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొట్టాల తిరుపతిరెడ్డి, అధ్యాపకులు కేశినేని తిరుపతి,జె. మాధవి, ఎస్. సునిత, దేవస్వరూప, సుమేరా తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ పరిపాలనాధికారిని కలిసి శుభాకాంక్షలు

## తెలియజేసిన టిఎన్జీవో సంఘ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నూతన పరిపాలన అధికారిగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన షాదాబ్ హకీమ్ ని టీఎన్జీవో సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట పూర్వ పరిపాలన అధికారి హనుమంతరావు, మరియు టీఎన్జీవో నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవీందర్, రవి కుమార్, సుగుణాకర్, అశోక్ కుమార్, , మునీందర్, తిరుపతి, శైలజ, రాజయ్య, నాగరాజు, కుమారస్వామి, ఉద్యోగులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు. అధ్యక్షునిగా ఊటూరి ప్రదీప్, జనరల్ సెక్రటరీగా మన్నె భాస్కర్, కోశాధికారిగా గా గొల్లపల్లి శ్రీధర్, జాయింట్ సెక్రటరీగా పుల్లూరి దేవయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలను సజావుగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఎల్ పి జి డీలర్ల సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి హరికృష్ణ రావు, జనరల్ సెక్రటరీ హరిచరణ్ రావు, పెద్దపల్లి జిల్లా ఎల్ పి జి డీలర్ల సంఘం అధ్యక్షులు తిరుకోవెల ప్రవీణ్ కుమార్, రామ్ రెడ్డి, కొండపల్లి సతీష్ లకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.

## శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పంచకుండాత్మక చండీ హవనం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అద్వైత శ్రీ చక్రపీఠం బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రిగారి ఆధ్వర్యంలో పంచకుండాత్మక చండీయాగం 100 మంది భక్తులతో ఘనంగా జరిగింది. ఇదే కార్యక్రమంలో శ్రీమతి గంపరాజని, నార్ల రజిని, పాత రాధ, గార్ల ఆధ్వర్యంలో సౌందర్యలహరి పారాయణం, వందలాదిమంది మహిళలు చేశారు. కార్యక్రమానంతరం, అన్న ప్రసాద వితరణ జరిగింది.. ఈనాటి కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు టీవీ సత్యం, పట్టణ అధ్యక్షులు సంకోజి రమణ, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు సంకోజు లక్ష్మి, నిరంజన్ ఆచారి, భూమయ్య, నాంపల్లి రామస్వామి, మడప శ్రీకాంత్, పెగడపల్లి శీను, కుంబోజు నారాయణ, రంగోజి నారాయణ, కొత్తపెల్లి జలంధర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, మహిళలు భక్తులు పాల్గొన్నారు .




## జగిత్యాల యువకుడికి

### ఓయూ డాక్టరేట్ భూకంపాలను ముందుగానే గుర్తించే విధానంపై అధ్యయనం

### ఎస్‌కేఎన్‌ఆర్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన డా. అనుమల్ల శ్రీధర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భూకంపాలను ముందుగానే గుర్తించి, నియంత్రణ చర్యలకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసినందుకు జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన అనుమల్ల శ్రీధర్‌కు దేశంలోనే ప్రముఖ విద్యాసంస్థ అయినా ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలో జియోఫిజిక్స్ లో పీజీ పూర్తి చేసి, ప్రొ. రామరాజ్ మాథుర్ మార్గదర్శకత్వంలో రీసెర్చ్ స్కాలర్‌గా భూకంపాల గుర్తింపునకు ఆధునాతన పద్ధతులు, విపత్తు నిర్వహణ సంసిద్ధత వ్యూహాలను మరింత బలోపేతం చేయడంపై శ్రీధర్ అధ్యయనం చేశారు. దేశంలోని "దక్షిణ అండమాన్‌లోని పోర్ట్ బ్లెయిర్‌లో షాలో యాక్టివ్ ఫాల్ట్ సిగ్నేచర్‌లను గుర్తించే రిమోట్ సెన్సింగ్ జియోఫిజికల్ టెక్నిక్స్" అనే అంశంపై లోతైన పరిశోధన చేశారు. భూకంపాలు రాక ముందే గుర్తించడమే ఈ అధ్యయనం లక్ష్యం కాగా, పోర్ట్ బ్లెయిర్ భూకంపం తర్వాత అధునాతన ఫాల్ట్ డిటెక్షన్ పద్ధతుల అవసరాన్ని తన పరిశోధన ద్వారా చాటి చెప్పారు. జియోలాజికల్ సర్వే కోసం అయస్కాంత, విద్యుదయస్కాంత పరికరాలను ఉపయోగించి సరికొత్త విధానానికి రూపకల్పన చేయగా, దీనిద్వారా భూకంప అంచనా, విపత్తుల నిర్వహణకు అవసరమైన సమాచారాన్ని సేకరించే వీలు కలిగింది. తన అధ్యయనం ద్వారా ప్రభుత్వ సంస్థలు విపత్తు నిర్వహణ బృందాలను ముందుగానే అప్రమత్తం చేసే అవకాశం ఉంటుందని, అదేవిధంగా ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను సంసిద్ధత వ్యూహాలను మెరుగుపరచడానికి కచ్చితమైన సమాచారంతో సన్నద్ధం చేయడానికి తోడ్పడతుందని శ్రీధర్ పేర్కొన్నారు. ఈ అధ్యయనం కోసం భౌగోళిక ప్రక్రియలు, ఊహించని సహజ దృగ్విషయాల యొక్క విస్తృత అవగాహనను పెంచేందుకు భౌగోళిక భౌతిక శాస్త్రంలో భవిష్యత్ పురోగతికి మార్గం సుగమం చేస్తుందన్నారు...జియోఫిజిక్స్‌పై మక్కువతో..... భూగర్భంలో జరిగే అంతు చిక్కని రహస్యాలను తెలుసుకోవాలనే జిజ్ఞాసతో మొదలైన శ్రీధర్ ప్రయాణం... అదే విభాగంలో డాక్టరేట్ పొందే వరకు సాగింది. ఆయన ఆసక్తిని గమనించి ప్రొ. రామరాజ్ మాథూర్ ప్రోత్సాహించడంతో ప్రకృతి విపత్తులకు సమర్థవంతంగా సన్నద్ధమయ్యే అవకాశం కల్పించే ఆధునాతన విధానానికి శ్రీధర్ రూపకల్పన చేసే స్థాయికి ఎదిగారు. శాస్త్రీయ అధ్యయనంపై మక్కువతో ఉస్మానియా యూనివర్సిటీలో స్కాలర్ గా చేరి ఎనిమిది జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్‌కు తన పరిశోధన అనుభవాలను పంచుకున్నారు. అదే విధంగా మరో ఐదు ఎడ్యుకేషన్ సెమినార్‌ల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఈ రంగంలో తన నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు...ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కాలేజీ విద్యార్థే..... అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన శ్రీధర్ జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ పీజీ కాలేజీలో చదివారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీలో జియోఫిజిక్స్ విభాగంలో చేరారు. ఆ తర్వాత నిర్వహించిన పీహెచ్‌డీ ఎంట్రెన్స్ ద్వారా ఉస్మానియా యూనివర్సిటీలోనే రీసెర్చ్ స్కాలర్‌గా చేరి ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి విపత్తుల నిర్వహణ సవాళ్లను అధిగమించే నూతన విధానంపై అధ్యయనం చేశారు. తన పరిశోధనతో ముఖ్యంగా భూకంపాల విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ , ఆస్తి నష్టాన్ని తగ్గించుకునేందుకు దోహదపడుతుందనీ, మరిన్ని ఆధునాతన విధానాలను ఆవిష్కరించేందుకు బాటలు వేస్తుండటం గర్వంగా ఉందన్నారు. కాగా శ్రీధర్ అత్యున్నత ప్రతిభతో డాక్టరేట్ పొందడంపై ఓయూ విభాగం బోధన సిబ్బందితోపాటు, జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# నేషనల్ సైన్స్‌డే సందర్భంగా జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు

మెట్ పల్లి,ప్రభాతవార్త:




పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో రిమోట్ సెన్సింగ్ జియోస్పెసియల్ టెక్నాలజీస్ పై జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా..ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు.ఇటీవల ఈ డొమైన్‌లో 17 సంవత్సరాల అనుభవం కలిగి ఉన్న ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన తొగిటి ప్రేమ్ కుమార్ నిర్వహించిన రిమోట్ సెన్సింగ్ , జియోస్పేషియల్ టెక్నాలజీస్ కెరీర్ పై వర్క్‌షాప్‌ను నిర్వహించగా.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేగంగా అభివృద్ధి చెందుతున్న సైన్స్ రంగంలో విస్తారమైన అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం , ప్రేరేపించడం పై ప్రభావవంతమైన కెరీర్‌ల వైపు యువ మనస్సులను మార్గనిర్దేశం చేయాలనే ఉద్దేశ్యంతో, వర్క్‌షాప్ వివిధ పరిశ్రమలలో జియోస్పేషియల్ టెక్నాలజీల యొక్క ప్రాముఖ్యతను, వాస్తవప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో ఈ అత్యాధునిక సాధనాల సామర్థ్యాన్ని అన్వేషించడానికి విద్యార్థులను ప్రోత్సహించేలా చేయాలని సూచించారు. వాతావరణ మార్పు, ప్రణాళిక, విపత్తు నిర్వహణ, వ్యవసాయం , పర్యావరణ పరిరక్షణ వంటి ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో రిమోట్ సెన్సింగ్, జియోస్పేషియల్ టెక్నాలజీస్ ఎలా కీలక పాత్ర పోషిస్తాయనే దానిపై విద్యార్థులు విలువైన మార్గదర్శకలు పొందేలా ప్రేమ్ కుమార్ ఈ కార్యక్రమంలో తెలియజేసారు. వాస్తవ ప్రపంచ అనువర్తనాలు, పరిశ్రమ పోకడలు, కెరీర్ మార్గాలను కవర్ చేస్తుందని, ఈ డైనమిక్ డొమైన్‌ను నావిగేట్ చేయడానికి అవసరమైన జ్ఞానాన్ని విద్యార్థులను సన్నద్ధం చేస్తుందని తెలియజేసారు. జియోస్పేషియల్ టెక్నాలజీలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం పెరుగుతున్న అవసరాన్ని ప్రతిబింబిస్తుందని టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## సాయి జీనియస్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో, కేరళ హై స్కూల్, గౌతమ్ హై స్కూల్ లలో రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టిన చంద్రశేఖర్ వెంకటరమణ తన పరిశోధన ఫలితాలను ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28 అని, ఈ రోజును నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలను ప్రదర్శించగా ప్రముఖులు పరిశీలించారు. అనంతరం పాఠశాల వెటర్నరీ కళాశాల వైద్యులు శ్రీనివాస్, ప్రిన్సిపల్ చౌకి రమేష్, ఎం.ఎ. బారి, ఎం.ఎ.గఫార్లు మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ అనే ప్రయోగానికి 1930 సంవత్సరం నోబెల్ అవార్డు లభించిందని, సైన్స్ పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించడానికి మరియు సి.వి. రామన్ యొక్క గొప్పతనాన్ని సాధించిన విజయాలను విద్యార్థులకు తెలియజేశారు. రాబోయే కాలంలో మీరు కూడా మంచి సైంటిస్టులుగా తయారు కావాలని పిల్లలకు సూచించారు. ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే రోగులకు పండ్ల పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవా ఫిబ్రవరి 28



నిర్వహించే టైలర్స్ డే వేడుకలను స్థానిక మేరు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టైలర్స్ డే ను పురస్కరించుకొని మేరు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేరు సంఘం అధ్యక్షుడు రామగిరి గణేష్ మాట్లాడుతూ రెడీమేడ్ బట్టలు విరివిగా రావడం యువత దానిమీద మోజుతో ఎక్కువ ఆసక్తి చూపుతూ కొనుగోలు చేయడంతో దర్జీల దగ్గర బట్టలు చేసి కుట్టించుకొనేవారు తక్కువయ్యారు. దీనితో వీరి జీవన భృతికి ఆటంకం ఏర్పడి కుటుంబ పోషణ జరగడం కష్టంగా తయారైందని, రెడీమేడ్ వస్త్రాలు తక్కువ ధరకు దొరకడం, తోపుడు బండ్లపైన సైతం టీషర్టులు, జీన్‌ప్యాంట్లు విరివిగా లభిస్తుండడంతో దర్జీల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ఇప్పటికైనా యువత దర్జీలపై తమ నూతన వస్త్రాలను కుట్టించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కిషోర్, మహేష్, రమేష్, శ్రీనివాస్, సత్తయ్య, రవి, హరీష్, శ్రీనివాస్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పోలేరమ్మ బోనాలు

మెట్ పల్లి, ప్రభాతవార్త;

పట్టణంలోని విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంగం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పోలేరమ్మ బోనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలేరమ్మ ఆలయంలో హోమ యాగాలు చేసి,తీర్థ ప్రసాద వితరణ, అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు దురిశెట్టి నటరాజ్ ,ఇందూరి గిరిధర్, వంగల మహేష్ ,కోటగిరి తిరుమల చారి, శ్రీరామోజు ప్రవీణ్ ,గాలిపెల్లి నాగరాజు, తుమ్మనపల్లి రాంప్రసాద్, స్వర్ణకార సంఘ రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి మురళి,వ్యాపార సంఘం8 నాంపల్లి మారుతి, ఇల్లెందుల శ్రీధర్, వంగల మహేందర్,బిజ్జరపు భూమేశ్వర్, ఏలేశ్వరం నరసయ్య,తునికి ఆనంద్ ,శేఖర్, ఆకోజి శ్రీధర్ ,కడార్ల హరికృష్ణ, కోటగిరి దశరథం, దోనోజీ వెంకటేష్ , స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

### లయన్స్ క్లబ్ మాజీ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్

మెట్ పల్లి(మల్లాపూర్),ప్రభాతవార్త:




లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ మాజీ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి ఉచిత కంటి వైద్య శిబిరం కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 3 వ తేదీన మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయంలో మల్లాపూర్ లయన్స్ క్లబ్, రేకుర్తి కంటి దవకాన ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరము నిర్వహిస్తున్నామని, ఈ శిబిరాన్ని మండల వ్యాప్తంగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుతారి రాజేందర్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, మాజీ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్, కనుక సంజీవ్, ఏఎంసీ డైరెక్టర్ నూతిపల్లి రాజం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల:

జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర, వృక్షశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఓపెన్ డే నిర్వహించారు.ఇందులో నాన్ సైన్స్ విభాగం విద్యార్థులకు ల్యాబ్ల లలోని స్పెసిమెన్ లు,వివిధ మోడల్స్,ల్యాబ్ ఆపరేటర్స్ తదితర వాటిని ప్రదర్శించి విజ్ఞానం సూత్రాలను వివరించారు. కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో క్విజ్ నిర్వహించి విజేతలను అభినందించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ జి.చంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులకు రామన్ ఎఫెక్ట్ గురించి వివరిస్తూ,సైంటిఫిక్ టెంపర్ పెంపొందించుకోవాలని, అలాగే నేడు వేగంగా అభివృద్ధి జరుగుతున్న వైజ్ఞానిక ప్రగతిని తెలుసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో నీరజ, వాసవి, సుజాత, శ్రీలత, సత్యం,నరేష్, లక్ష్మణ్, గీత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## చదువుతో సంస్కారంతోడైతేనే విజయం వరిస్తుంది

### డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త

చదువుతో పాటు సంస్కారం, విద్యతో పాటు వినయం తోడైతేనే ఎంచుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని విశ్రాంత ప్రిన్సిపాల్, రచయిత, కాలమిస్ట్ అన్నారు. శుక్రవారం మెట్‌పల్లి తెలంగాణ మైనారిటీ పాఠశాల,మరియు జూనియర్ కళాశాల ముఖ్య అతిథిగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ సైన్స్ రంగంలో పరిశోధనలు చేసే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా కృషి చేయాలని, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు. పరీక్షలు దగ్గరపడుతున్న కొద్దీ విద్యార్థుల్లో మానసిక ఆందోళన పెరిగిందని, భయం వీడితేనే సత్ఫలితాలు అందుతాయని తెలిపారు. సైన్స్, టెక్నాలజీ, ఇంగ్లీష్, మ్యాథ్స్ రంగాల్లో నిష్ణాతులైన యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ప్రతి పరీక్షలో కొంత ఎక్కువ మార్కులను సాధిస్తూ తమ రికార్డును తానే బ్రేక్ చేస్తూ ఎదగాలన్నారు. ఇంటర్‌లో 900 మార్కులు, 10వ తరగతిలో 9.0 గ్రేడ్ దాటిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందిస్తామని ప్రకటించారు. గౌరవ అతిథి లయన్ రాళ్లబండి శంకర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గురువుల బోధనలు నమ్మిన వారందరూ తమ తమ జీవితాల్లో అద్భుతాలను సాధించారని అన్నారు. మనిషిగా మానవత్వాన్ని పెంపొందించుకోవాలని సలహా ఇచ్చారు. సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ కనకం తిరుపతి తమ కళాశాల విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధిస్తున్నారని సంతోషం వ్యక్తం చేసారు. మెట్‌పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు వేణుగోపాల్ పాల్గొని మాట్లాడారు. ఈ వేదిక మీద రాజరాజేశ్వర లయన్స్ క్లబ్ సౌజన్యంతో పదవ తరగతి, ఇంతటర్ విద్యార్థులకు 100 మందికి పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ ఉచితంగా వితరణ చేసారు.



# లక్ష్యయానికి అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి చేయాలి

**అర్హులైన వారందరికి బ్యాంక్ రుణాలు**

**హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్.**

**.వివిధ శాఖల ప్రభుత్వ ఆర్డర్లు,**

**ప్రొడక్షన్ పై సమీహాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**

*~ సిరిసిల్ల బ్యూరో , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం లక్ష్యానికి అనుగుణంగా వస్త్రం ఉత్పత్తి చేయాలని హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ సూచించారు. సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల యజమానులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల వివరాలను వెల్లడించారు. ఇప్పటిదాకా ఎంత ఉత్పత్తి చేశారో ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, సమగ్ర శిక్ష అభియాన్, మహిళా శక్తి చీరల ఆర్డర్లపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా శాఖలకు ఆయా శాఖల నుంచి సిరిసిల్ల వాసన పరిశ్రమకు అందించిన ఆర్డర్లలో 50 శాతం మార్చి 15వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా వస్త్రాల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. గతంలో తాము ఉత్పత్తి చేసిన వస్త్రాలకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని, సెస్ విద్యుత్తు బ్యాక్ బిల్లింగ్ సమస్య పరిష్కరించాలని, యంత్రాల కొనుగోలు తదితర అంశాలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ జిల్లాలోని యజమానులు, ఆసాములు, కార్మికుల్లో అర్హులైన వారందరికీ బ్యాంకుల నుంచి రుణాలు అందజేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన బకాయిలను త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆరు నెలల పాటు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనికి అనుగుణంగా సిరిసిల్లలోని పరిశ్రమ బాధ్యులు ప్రణాళిక ప్రకారం ఉత్పత్తి చేయాలని, మిగతా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ నుంచి ఆర్డర్లు పొందేలా సిద్ధం కావాలని సూచించారు. మార్కెట్ అనుగుణంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమకు సంబంధించి వివిధ సమస్యలపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల సమీక్షించారని గుర్తు చేశారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆయా శాఖల ఆర్డర్లు తీసుకుని పూర్తి చేసి అందజేయాలని ఆదేశించారు. దీంతో ఇంకా ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. ఆలస్యం అయితే పరిశ్రమపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ నుంచి ముడి సరుకు పంపిణీలో ఇబ్బందులు త్వరలోనే అన్ని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిఎం టీ.జీ.ఎస్.కో రఘునందన్, ఎ.డి టీ.జీ.ఎస్.కో సందీప్ జోషి గౌతమ్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ సాగర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి మండల ప్రెస్ యూనియన్ అధ్యక్షుడిగా దొంతుల ఆంజనేయులు

*తంగళ్ళపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



.తంగళ్ళపల్లి మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు ) ఎన్నికలు మండల కేంద్రంలోని రైతు వేదిక పక్కన ఉన్న యూత్ క్లబ్ లో ఐజేయు జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా రాష్ట్ర లీగల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ రేగుల దేవేందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప మహేష్ లు వ్యవహరించారు. ఐజేయు మండల నూతన కమిటీకి ఎన్నికల నిర్వహించగా కార్యవర్గ పదవులకు ఒక్కొక్క నామినేషన్ రావడంతో నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. తంగళ్ళపల్లి మండల టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల అధ్యక్షుడిగా దొంతుల ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా ఎనుగందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రంగు శ్యామ్, కోశాధికారిగా గోనెపల్లి పరశురాములు, సహాయ కార్యదర్శిగా కంకణాల రాజేష్, ముఖ్య సలహాదారులుగా పుర్మాని రామ్ లింగారెడ్డి, పిల్లి శ్రీనివాస్, బర్లబాలు, కార్యవర్గ సభ్యులుగా దాసరి పరశురాములు, ఆకుల శ్రీనివాస్, యేసు రాజు, క్రాంతి కుమార్, మెతుకు శ్రీనివాస్, ఎండి ఉమర్, రమేష్ లు ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్ట్ యూనియన్ బలోపేతానికి, అభివృద్ధికి, కృషి చేయాలని నూతన పాలకవర్గానికి సూచించారు. జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేస్తూ, సమస్యలపై పోరాటం చేయాలన్నారు. అనంతరం నూతన పాలకవర్గానికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్, రాష్ట్ర లీగల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ రేగుల దేవేందర్, జిల్లా కార్యదర్శి కాంభోజ ముత్యం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప మహేష్, జర్నలిస్టులు బాలు, ప్రణయ్, సంతోష్, ఎస్ పాల్, మిడిదొడ్డి ప్రశాంత్, గజంకర్ యాదగిరి, సిద్ధోజు ప్రశాంత్, ప్రశాంత్, సుద్దాల శ్రీనివాస్, పరమేష్ లు తదితరులు పాల్గొన్నారు..

## మేము సైతం నిఘా నేత్రం

**మండలంలో 50 ఆటోలు ఉన్నాయి**

**ప్రతి ఒక్కరం ఆటో నడిపి ఉపాధి పొందుతున్నాం,**

**పోలీసులు అన్నివిధాలా మాకు సహకరిస్తున్నారు,**

**ప్రభుత్వం ఆటోవాళలను ఆదుకోవాలి,**

**ఆటో యూనియన్ వీర్నపల్లి మండలం**

*వీర్నపల్లి ప్రభాత వార్త*



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో స్థానిక ఎస్సై ఎల్లగౌడ్ సూచన మేరకు మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేము సైతం గ్రామ రక్షణకు సహకరిస్తాం అంటూ మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం అమరవీరుల స్తూపం వద్ద గ్రామ పంచాయతీ ముఖ్య జెంక్షన్ వద్ద మండల కేంద్రంలో నేరల నియంత్రణకు ఉపయోగ పడేవిదంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయించారు ఈ సందర్బంగా ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ మండలంలో సుమారు 50 ఆటోలు ఉన్నాయని ప్రతి ఒక్కరు ఆటో నడూపుతూ కుటుంబ జీవనం సాగిస్తున్నారని, గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచారించిన దొంగతనాలు జరిగిన ఎలాంటి అవంచానియా సంఘటనలు జరిగిన సమాచారం పోలీసులకు ఉపయోగ పడేవిదంగా ఆటో యూనియన్ సభ్యులందరు సమిష్టిగా నేరల నియంత్రణకు ఉపయోగ పడే రకంగా నిఘా నేత్రలు సిసి కెమెరాలను ఏర్పాటు చేయించినట్టు తెలిపారు

# సిరిసిల్ల వార్త



## అంగన్ వాడి సిబ్బంది సమయపాలన పాటించాలి

*ఇల్లంతకుంట, ప్రభాతవా*



అంగన్ వాడి కేంద్రాలు సమయపాలన పాటించాలని సీడీపీవో ఉమారాణి పేర్కొన్నారు .మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రముతో పాటు కందికట్కూర్ సెక్టార్ లో శుక్రవారం అంగన్ వాడి ఉపాధ్యాయుల నెలవారీ సమావేశములో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు ,ఆయాలు సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఎన్ హెచ్ టి ఎస్ మరియు పోషణ్ ట్రాకర్ యాపుల్లో అన్ని ఆన్లైన్ సేవలు పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు అందించే ఆహారం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శారీరక ఎదుగుదల ,రక్తహీనత గల పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు .గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గూర్చి ఉపాద్యాయులు అవగాహన కల్పించాలని తెలిపారు. టి సేఫ్ తెలంగాణ యాప్ గూర్చి వివరిస్తూ100,1098,181,1930 హెల్ప్ లైన్ నంబర్ల గూర్చి వివరించారు .స్వీయ రక్షణ, మహిళా సాధికారత ,బాలికలపై వివక్షత గల దాడుల నుండి రక్షించుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు .మానసిక ఒత్తిడికి లోని కాకుండా మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు చంద్రకళ, సూర్యకళ ,రాజు ,దేవిక, అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్రం కార్మిక చట్టాలను ఎత్తివేయాలి

*ఇల్లంతకుంట, ప్రభాతవా*



కేంద్రం కొత్తగా ఏర్పాటు చేసిన కార్మిక చట్టాలను ను పూర్తిగా ఎత్తివేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు పేర్కొన్నారు . మండలములోని వల్లంపట్ల గ్రామ భవన నిర్మాణ నూతన కార్మిక సంఘం ఏర్పాటులో భాగంగా ఆయన శుక్రవారం పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా మారుపాక రామస్వామిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్బంగా కడారి రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరాల గడుస్తున్నా కార్మిక చట్టాలను ఎత్తివేయకపోవడం బాధాకరమన్నారు .నల్ల చట్టాలను రైతులకు తీసుకువచ్చి, కార్మికుల పొట్టలు కొట్టే విధానానికి పాల్పడుతోందని విమర్శించారు. మార్చి 28 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ నూతన కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు జక్కనపల్లి రవి, ప్రధాన కార్యదర్శి దప్పు స్వామి, సహాయ కార్యదర్శి మల్లమారి అంతగిరి, కోశాధికారి కొత్తపెల్లి రవిచారి, కార్యవర్గ సభ్యులు సంధ్యవేని ఎల్లయ్య, గంగాధర మల్లయ్య ముత్తయ్య ,కనకయ్య ,బాలరాజు ,బాలయ్య తదితరులు ఉన్నారు .

## కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రౌతు కొమురయ్య నియామకం

శంకరపట్నం, ప్రభాతవార్త

ఆల్ ఇండియా బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శంకరపట్నం మండలం వంకాయ గూడెం గ్రామానికి



చెందిన రౌతు కొమురయ్య, (ఆర్.ఎం.పి) పదవికి ఎంపిక చేశారు. ఈ నియామకాన్ని ఆల్ ఇండియా బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసేట్టి కుమార్, మరియు గౌరవ అధ్యక్షులు పాశం యాదగిరి, లు ప్రకటించారు. కీ.శే. జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, కొమరం భీమ్ మరియు అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీలకు కొమురయ్య సేవలు అందిస్తున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించినందుకు సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తనవంతుగా ప్రజలకు సేవ చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పేదింటి ఆడబిడ్డ కు అండగా ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన మద్ది ఉమా సంపత్ గౌడ్ కు ఇద్దరు అమ్మాయిలు పేద కుటుంబం కూలీ చేస్తూ జీవనాధారం కొనసాగిస్తున్నారు.కాగా మొదటి కూతురు వివాహానికి ఆర్థిక



ఇబ్బందులు ఉన్న విషయం రాగుల పర్శరాములు గౌడ్ ద్వారా విషయం తెలుసుకొని మండల కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు 10000, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్ గౌడ్ 5000, మామిడి అనిల్ 5000, బుదారపు శ్రీనివాస్ 5000, మల్లాపూర్ గ్రామానికి చెందిన రాగుల పర్శరాములు గౌడ్ 5000, కర్ణబత్తుల మనోహర్ 5000, గోపు మల్లారెడ్డి 2500,కాల్వ మల్లేశం 2500 మొత్తం కలిపి 40 వేల రూపాయలను కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి వారి కుటుంబానికి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతి పేద కుటుంబంనికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పాశం సమ్మయ్య ,పత్రి కనకయ్య, యాల్ల కనుక రెడ్డి, మహేష్,వెంకటేష్,శ్రీధర్,ఆశిక్ పాషా,రావుల కృష్ణ గౌడ్,గుంటి మధుకర్, చిరంజీవి,బుర్ర వెంకటేష్ గౌడ్, తిరుపతి, రాజు, హరీష్, సందీప్ మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దిలో శుక్రవారం సభ

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలం వెల్ది గ్రామం లోని అంగన్వాడీ సెంటర్ 2 లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సభకు సీడీపీఓ శ్రీమతి హాజరై తల్లులు, గర్భిణీలకు పౌష్టికాహారం పై సూచనలు చేశారు.తల్లులు గర్భిణీలు మంచి ఆహారం తీసుకోవాలని తెలిపారు.పాలు, పండ్లు, ఆకుకూర ఎక్కువగా తీసుకోవాలని,బెల్లం, పల్లీలు, రాగులు, శనగలు. తివడం వలన రక్తహీనత తగ్గుతుందని.అంగన్ వాడిలో ఇచ్చే పాలు, గుడ్లు. బాలమృతం తీసుకోవడం వలన తల్లులు, పిల్లలు ఆరోగ్యం ఉంటారని వివరించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం. చేయించారు. గ్రామానికి చెందిన ఆర్ఎంపి నూతి శ్రీనివాస్ పిల్లలకు దుస్తులు పంపిణి



చేసారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ ప్రణీత, కార్యదర్శి వెంకట రమణ.అంగన్ వాడి టీచర్ పద్మజ, జి.పద్మ తల్లులు, గర్భిణీలు, పిల్లలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుని మృతి

~రీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందాడు. గత కొద్దిరోజులుగా ఆసుపత్రి సమీపంలో యాచకునిగా వున్న వృద్ధుడు అనారోగ్యంతో బాధ పడినట్లు స్థానికులు తెలిపారు.అపస్మారక స్థితిలో పడివుండటం గమనించి స్థానికులు ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని మార్చురిలో భద్రపరిచి సంబంధీకులు ఎవరయినా వుంటే ఔటపోస్ట్ పోలీస్ లను సంప్రదించాలని కోరారు.

## స్ట్రాంగ్ రూమ్స్ లో బ్యాలెట్ బాక్స్‌లు

కరీంనగర్,ప్రభాతవార్త:

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల పరిశీలకులు బెన్హర్ మహేష్ దత్ ఎక్క, బుద్ధ ప్రకాష్ జ్యోతి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో



ఎన్నికల బ్యాలెట్ బాక్సులు ఉంచిన స్ట్రాంగ్ రూమ్‌లకు శుక్రవారం తెల్లవారు జామున సీళ్ల వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గురువారం రాత్రి నుండి బ్యాలెట్ బాక్సులు రావడం మొదలైందని...శుక్రవారం తెల్లవారుజాము వరకు వివిధ జిల్లా ల కు సంబందించిన మొత్తం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూముకు చేర్చామని అన్నారు. ఎన్నికల అధికారుల కృషి, వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సహకరంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. మార్చ్ 3 నుండి జరిగే కౌంటింగ్ ప్రక్రియ సైతం సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరారు. గ్రాడ్యుయేట్, పట్టభద్రుల బ్యాలెట్ బాక్స్ లను వేర్వేరుగా భద్రపరిచడం జరిగిందని అన్నారు. పోలింగ్ స్టేషన్ ల వారీగా లెక్కింపు ఉంటుందని తెలిపారు. మార్చి 8 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూము వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు . జిల్లా యంత్రాంగం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద వద్ద ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలను తీసుకుందని, ప్రతీ రోజు ఎన్నికల అధికారులు వీటిని పర్యవేక్షస్తారని అన్నారు. అంబేద్కర్ స్టేడియం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## తెలంగాణ కళాకారుల వేదిక మండల అధ్యక్షుడిగా అన్నాడి మల్లికార్జున్ రెడ్డి

చిగురుమామిడి, ప్రభాత వార్త

చిగురుమామిడి మండల తెలంగాణ కళాకారుల వేదిక సంక్షేమ సంఘం కమిటీ ఎన్నికలు శుక్రవారం రోజున ఏకగ్రీవంగా జరిగాయి. ఇందులో అధ్యక్షుడిగా అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చెరుకు సంజీవ్, చందబోయిన సంపత్, ప్రధాన కార్యదర్శిగా గట్టు మొగిలి, కోశాధికారిగా ఎంద్రు అంజయ్య సహాయ కార్యదర్శులుగా పులి కిషన్ అందే హనుమయ్యలు కాగా డైరెక్టర్లుగా విశ్వనాథ సత్యనారాయణ, మంద చంద్రయ్య, అందే రవి, బండారి సంపత్, కాటం సంపత్ రెడ్డి, కోమటిరెడ్డి ముత్యం రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బోల్ల కొమురెల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు, రాష్ట్ర కోశాధికారి అందే స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, పడాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి పెనుకుల తిరుపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కాల్వల చంద్రారెడ్డి, కనకం భూమయ్య, మాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్, కాల్వల రాజేశ్వర్ రెడ్డి, వడ్లూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ కళాకారుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, మరుగున పడుతున్న, అంతరించిపోతున్న ప్రాచీన కళలను వెలికి తీసేందుకు ప్రతి కళాకారుడు శ్రమించాలన్నారు.




## రేకుర్తి కాళోజి నగర్లో దొంగల పహారా

### పెట్రోలింగ్ మరిచిన కొత్తపల్లి పోలీసులు

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

శాంతి భద్రతల పరిరక్షణలో విధులు నిర్వర్తించే పోలీసులకు అన్ని సౌకర్యాలు కల్పించిన విధులు నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వీడటం లేదు. నిరంతర గస్తీ నిర్వహించేందుకు వాహనాలు సమకూర్చిన గత కొన్ని నెలలుగా పెట్రోలింగ్ మాటే మరిచారు. ఫలితంగా రోజుకోచోట దొంగతనాలు జరుగుతున్న కేసులు నమోదవుతున్న నిందితులను పట్టుకోవడం, వివరాలు బయటకు తెలిస్తే పోలీస్ శాఖ పరువు దిగజారుతుందని వివరాలు బయటకు కూడా చెప్పడం లేదు. జిల్లా కేంద్రాన్ని అనుకొని ఉన్న కొత్తపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు అధికారులు కూడా నిర్లక్ష్యానికి నిలువెత్తుగా నిలుస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆసిఫ్ నగర్



బావుపేట ప్రాంతాల్లో జరిగిన దొంగతనాల్లో కనీసం కేసులు నమోదు చేయని కొత్తపెల్లి పోలీసులు తాజాగా పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో ఉన్న కాళోజి నగర్లో దొంగలు రాత్రిపూట దర్జాగా పహార కాస్తూ తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. కాళోజీ నగర్ లోని అక్షయ కాలనీలో ఓ ఇంట్లో చోరీకి పాల్పడ్డ దుండగులు దర్జాగా పోలీస్ పెట్రోలింగ్ మాదిరిగా వచ్చి ఇండ్లన్నీ పరీక్షించి తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. ఇవన్నీ ఆ కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలు రికార్డు అయింది. అదే సీసీ కెమెరాలు పరిశీలిస్తే కనీసం ఒక్కసారి కూడా పెట్రోలింగ్ సిబ్బంది అటువైపుగా పెట్రోలింగ్ నిర్వహించిన ఆనవాళ్లు లేవు. కొత్తపెల్లి మండల కేంద్రం ఏర్పాటు చేసి అక్కడ ఏర్పాటు చేయాల్సిన పోలీస్ స్టేషన్ చింతకుంట, రేకుర్తి మధ్య ఓ ప్రైవేటు భవనంలో కొనసాగిస్తుండగా స్టేషన్ పరిధిలో అత్యధిక ఆదాయ వనరులు కలిగిన గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. క్వారీలలో వందలాదిమంది కార్మికులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా పనిచేస్తుండగా నేరాలు రోడ్డు ప్రమాదాలు అక్కడ సర్వసాధారణం. అటువంటి ప్రాంతంలో శాంతిభద్రతల కోసం ఏర్పాటుచేసిన పోలీస్ స్టేషన్లో సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా రోజుకోచోట నేరాలు జరుగుతున్న పనితీరులు మాత్రం మార్పు రావడం లేదు. స్టేషన్ అధికారి కంటే సిబ్బంది పెత్తనమే ఎక్కువ అయిందన్న విమర్శలు కూడా ఉన్న విధులు నిర్వర్తించాల్సిన ఆ సిబ్బంది విధి నిర్వహణను మరిచి ఏం చేస్తున్నారో నన్న విషయం ప్రశ్నార్థకంగా మారింది. విలేజ్ పోలీస్, విజిబుల్ పోలీస్ మాట అటు ఉంచితే నేరాలు పెరిగిపోతున్న కనీసం పెట్రోలింగ్ కూడా నిర్వహించలేక పోలీసులు చేతులెత్తేసారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నేరం జరిగిన విషయం స్థానికులకు తెలపడం ద్వారా అప్రమత్తం చేసే అవకాశం ఉన్న బయటకు తెలిస్తే శాఖ పరువు పోతుందని కనీసం ప్రసార సాధనాల ద్వారా కూడా అప్రమత్తం చేయలేని దుస్థితి నెలకొంది.

## ప్రాథమిక పాఠశాల లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం,

### అబ్బుర పరిచిన విద్యార్థుల ప్రదర్శనలు

ఎండపల్లి, ప్రభాతవార్త,

మండలంలోని గుల్లకోట లోని ప్రాథమిక పాఠశాలలో నోబెల్ బహుమతి గ్రహీత సర్ చంద్ర శేఖర వెంకట రామన్( సివి రామన్) జన్మ దినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, పాఠశాల విద్యార్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు చందూరీ రాజిరెడ్డి,ఆద్వర్యంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చందూరీ రాజిరెడ్డి మాట్లాడుతూ. భవిష్యత్ తరాలకు ఎదురయ్యే సవాళ్ళను ధీటుగా ఎదుర్కోవాలంటే కేవలం అది సైన్స్ ద్వార నూతన ఆవిష్కరణల తోనే సాధ్యమని “కరోనా లాటి కష్ట కాలంతో సమస్త మానవాళిని కాపాడింది సెన్స్ మాత్రమేనని మూఢ నమ్మకాలను వదిలి పెట్టాలని విద్యార్థులకు తెలిపారు.విద్యార్థులు కూడా అంతటి ప్రతిభా పాటవాలతో విజ్ఞానాన్ని మెరుగు పరుచుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ ప్రదర్శనను గ్రామ మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి ఎండపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రారంభించారు. ,సహాయ కార్యదర్శి కుమారస్వామి అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయ బృందం రమాదేవి నరేష్ క్రిష్ణారెడ్డి ప్రశాంత్ ,శిరీష పాల్గొన్నారు

# సెయింట్ జార్జ్ లో జాతీయ సైన్స్ దినోత్సవం

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

కొత్తపల్లి లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సిబిఎస్ఈ), రేకుర్తి, తీగలగుట్టపల్లి, విద్యానగర్ లలోని నీనోస్ బ్లాక్ లలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు,




ప్రాజెక్టుల ప్రదర్శన శుక్రవారం రోజున నిర్వహించారు. అందులో భాగంగా 6 నుండి 8వ తరగతి విద్యార్థులకు సి.వి.రామన్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చేసినటువంటి నీటి అవసరం అనే అంశంపై అద్భుతమైన నృత్యం, మ్యాజిక్ సైన్స్, రోల్ ప్లే సైన్స్ గేయం, నిత్యజీవితంలో సైన్స్ ప్రాముఖ్యత వంటి నాటకాల ప్రదర్శన ఇచ్చి అందరిని ఆకట్టుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు, విద్యార్థులు బహు చక్కనైన వర్కింగ్ మోడల్స్ తయారు చేశారని, విద్యార్థుల్లో చదువుతోపాటు మంచి ప్రతిభ ఉందని వాఖ్యానించారు, సైన్స్ బృందంను అభినందించారు.

# భగవతి, ఆర్విన్ ట్రీ లో విజ్ఞాన పరిశోధనా ప్రదర్శన

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

సి.వి. రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో సైన్స్ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం, సైన్స్ సంబంధిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో




పాఠశాల చైర్మన్ బి. రమణ రావు, బి. విజయలక్ష్మి లు సి.వి. రామన్ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించగా విద్యార్థుల బృందం రామన్ ఎఫెక్ట్ కు కృతజ్ఞతగా బృందగానాన్ని ఆలపించారు. విద్యార్థులు విజ్ఞాన పరిశోధనా సంబంధిత ప్రాజెక్టులను వేదికపై ప్రదర్శించచారు. వాన నీటిని వృధా చేయకుండా వాటితో ఇంటి అవసరాలను తీర్చుకునే విధానం, సులభమైన వ్యవసాయ పద్ధతుల గురించి ఆకట్టుకునేలా విద్యార్థులు వివరించారు. పలువురు విద్యార్థులు సైన్స్ గురించి, రామన్ ఎఫెక్ట్ గురించి చక్కగా వివరించారు. సైన్స్ సంబంధిత ఉపాధ్యాయులు ప్రదీప్, కే. శిరీష సైన్స్ నేషనల్ థీమ్ ఇన్నోవేషన్ ఫర్ వికసిత్ భారత్ గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా తెలిపారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలో చంద్రయాన్ గురించి, వారి శ్రమను గురించి ప్రదర్శించారు. పాఠశాల చైర్మన్ రమణ రావు మాట్లాడుతూ మన జీవితంలో సైన్స్ ఒక భాగమని, ప్రతీ క్షణం సైన్స్ తోనే జీవితం ముడిపడి ఉంటుందన్నారు. ఎంతో మంది శాస్త్రవేత్తల పరిశోధనల ఫలితాలే నేడు మన సుఖమయ జీవనానికి ఆధారమన్నారు. నేడు భారత దేశం ఒక గొప్ప స్థానంలో నిలబడిందని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు, సైన్స్ ఉపాధ్యాయ బృందానికి తన అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ప్రశంసించారు...

# జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలుఅవగాహన కల్పించిన పాఠశాల ప్రిన్సిపాల్ వి సరిత

**శంకరపట్నం, ప్రభాతవా**

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని, పాఠశాలలోని సైన్స్ విభాగం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సరిత మాట్లాడుతూ, విద్యార్థులకు క్విజ్ పోటీలను చిత్రలేఖన, సైన్స్ గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులకు శాస్త్రవేత్తల పట్ల, వారి జీవిత చరిత్ర పట్ల, సైన్స్ లో నూతన ఆవిష్కరణల పట్ల, అవగాహన కలిగి ఉండాలని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రభాకర్, మహేందర్ రమణారెడ్డి, సంపత్, కనక లక్ష్మి, ఎస్ రజిత, ఆర్ రజిత, జ్యోతి, స్వప్న, రాధా, సంధ్య రజని, ఫర్హీన గార్లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారని ప్రిన్సిపాల్ సరిత తెలిపారు.



# అల్ఫోర్స్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

భారతదేశంలో సైన్స్ శాస్త్రానికి సి.వి రామన్ చేసిన సేవలు చాలా చారిత్రాత్మకమైనవి, దేశానికి అన్ని రంగాలలో గుర్తింపు తెచ్చే విధంగా కృషిచేసి ఎనలేని కీర్తిని భారతదేశానికి అందించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వావిలాలపల్లిలోని



అల్ఫోర్స్ జెన్ నెక్స్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడులకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. సి.వి రామన్ భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అని అన్నారు. చిన్ననాటి నుండి సైన్స్ శాస్త్రంలో నిర్విరామంగా కృషిచేశారని తెలిపారు. సైన్స్ లో అనేక విషయాలను కనుగొన్నారని గుర్తుచేశారు. సైన్స్ శాస్త్రంలో మక్కువ పెంచుకొని అనేక అద్భుతాలను సృష్టించి ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేక గుర్తింపు పొందాలని, గుర్తుచేస్తూ వారిని అనుసరించి విద్యార్థులందరు ప్రత్యేకమైన ప్రణాళిక రూపొందించుకొని సైన్స్ లో పట్టుసాధించి నూతన ఆవిష్కరణకు సిద్ధం కావాలని సూచించారు. సి.వి రామన్ రూపొందించినటువంటి రామన్ ఎఫెక్ట్ గుర్తింపబడినటువంటి రోజున భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సైన్స్ దినోత్సవాన్ని చాలా వేడుకగా అట్టహాసంగా వివిధ రకాల కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 200 పైగా నమూనాలను ప్రదర్శించి విద్యార్థులు వారి యొక్క ఆసక్తిని కనబరుస్తూ సర్ సి.వి రామన్ గారికి గొప్ప నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమితలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ లోని పారమిత పాఠశాలల్లో ప్రముఖ విజ్ఞానశాస్త్ర వేత్త సర్ సి.వి.రామన్ జన్మదినం పురస్కరించుకొని నిర్వహించిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు వివిధ శాస్తవేత్తల వేషధారణ లో నిర్వహించిన ప్రదర్శన, జల వనరులను పొదుపుగా ఎలా వాడుకోవాలి, థామస్ అల్వా ఎడిసన్ జీవిత చరిత్ర పై చేసిన నాటిక లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన దూరదర్శిని పరికరం, వివిధ రకాల డ్రోన్ లు, చంద్రయాన్3 మాడల్, హైడ్రాలిక్ బ్రేక్, విశ్వశక్తి పాలపుంతల గురించి చేసిన పరిశోధనలు పలువురిని ఆలోచింపచేశాయి. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకొని, ప్రతీ విషయం పై సమగ్ర అవగాహన తెచ్చుకొని భవిష్యత్తులో గొప్ప ఆవిష్కరణలు చేయాలన్నారు. శాస్త్రవేత్తల ఆవిష్కరణల గురించి విజ్ఞాన సముపార్జన చేసి ప్రతీ ఒక్క విద్యార్థి సొంత ఆవిష్కరణలను రూపొందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, టి.యస్.వి.రమణ, హనుమంతరావు, ప్రిన్సిపాల్స్ గోపీకృష్ణ, బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్త లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలలో అల్ఫోర్స్ విద్యార్థులు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

విద్యార్థులకు విద్యతోపాటు పలు పోటీ పరీక్షల నుంచి విస్తృత్తంగా అవగాహన కల్పించాలని, వాటి ఆధారంగానే గుర్తింపు పొందుతారని విజయాలను సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఓ దినపత్రిక వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి



ప్రతిభాపాటవ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి అత్యుత్తమ ప్రదర్శనతో పాటు ద్వితీయ బహుమతులు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆయన హజరై మాట్లాడారు. విద్యార్థులకు ప్రాథమిక దశనుండే పలు ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించాలన్నారు. అందులో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించాలని తద్వారా చాలా అనుభవం పొందుతారని చెప్పారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక దశనుండే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, పోటీ పరీక్షలకు హాజరై ప్రాతినిధ్యం వహించి పలు విజయాలను నమోదు చేయాలని కోరారు. నేడు చాలా మంది విద్యార్థులకు పలు అంశాల గురించి అవగాహనలేమితో ఎంతో కోల్పోతున్నారని, విజయాన్ని సునాయాసంగా సాధించలేకపోతున్నారని అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలో నిర్వహింబడిన జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలలో శ్రీజన్ రెడ్డి ద్వితీయ బహుమతి గెలుపొందాడని, కె. విక్రాంత్ జిల్లాస్థాయి క్వీజ్ పోటీలలో ద్వితీయ బహుమతి గెలుపొందాడని హర్షం వ్యక్తం చేస్తు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. రానున్న రోజులలో మరిన్ని విజయాలు సాధించి సమాజంలో అగ్రగామిగ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన పోలీస్ లకు ఘనంగా వీడ్కోలు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ కమీషనరేట్ లో పనిచేస్తూ పదవి విరమణ పొందిన ముగ్గురు అధికారులకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కమ్యూనికేషన్ విభాగం నందు పనిచేస్తున్న ఎస్సై జి నరసింహారావు ఇద్దరు ఏఎస్సైలు యం.డి. మన్సూర్ ,కె అంజయ్య సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి శుక్రవారం పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి అభిషేక్ మొహంతి మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరని, ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు సిపి పూలమాలవేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణ సీసీఆర్బి ఏసీపీ విజయ్ కుమార్, ఆర్ ఐ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడాల సురేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల దుర్వినియోగం, భద్రతపై జాగ్రత్త పోలీస్ అవగాహన ప్రదర్శన

**కమలాపూర్, ప్రభాత వార్త:**

గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు మందుల ప్రమాదాల గురించి అవగాహన పెంచడానికి విద్య, రహదారి భద్రత, సైబర్ క్రైమ్ అవగాహనను ప్రోత్సహించడానికి జాగ్రత్త పోలీస్ కళాబృందం కమలాపూర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే జూనియర్ కాలేజీలో ప్రదర్శన ఇచ్చారు. శుక్రవారం జాగ్రత్త పోలీస్ కళాబృందం వరంగల్ అర్బన్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ సూచనల మేరకు కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాత్మా జ్యోతిరావు పూలే జూనియర్ కాలేజీలో ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని,



గంజాయి అమ్మిన, సేవించిన 8712584473 మొబైల్ నెంబర్ కు సమాచారం అందించాలని సూచించారు. అదే విధంగా చదువు ప్రాముఖ్యత వివరించారు. రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, షీ టీమ్స్, తల్లిదండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని, సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు. సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతూ పలు అంశాలపై పాటలు పాడారు. అదే విధంగా నార్కోటిక్ వారు గంజాయి, డ్రగ్స్ కి సంబంధించిన షార్ట్ ఫిల్మ్ ప్రొజెక్టర్ ద్వారా చూపించారు. అలాగే పోస్టర్లను ప్రదర్శిస్తూ నార్కోటిక్ డిఎస్పి కాలేజీ స్టూడెంట్స్ తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ ఏసిపి సైదులు, ఎస్ఐ రాజు, ఏటిపి హరీష్, కళాశాల అధ్యాపక బృందం, కమలాపూర్ పోలీస్ సిబ్బంది, కళాబృందం ఇంచార్జీ డబ్ల్యూ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు హెచ్సీ ఎస్ విలియం రత్నయ్య, హెచ్జిఎస్ శ్రీనివాస్, నారాయణ, విక్రం రాజ్, చిరంజీవి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహించాలి



**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యల పట్ల శ్రద్ధ వహించాలని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని టాప్రా జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత ఏప్రిల్ 2024 నుండి ఇప్పటి వరకు పదవి విరమణ పొందినటువంటి ఉద్యోగ, ఉపాధ్యాయులకు విరమణ సందర్భంగా చెల్లించవలసినటువంటి గ్రాట్యుటీ కమ్యూటేషన్, వాల్యూ ఆఫ్ పెన్షన్, జిపిఎఫ్, ఇతర బెనిఫిట్స్ చెల్లించలేదని అన్నారు. చెల్లింపులు లేకపోవడంతో పెన్షనర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉండడం వల్ల పెన్షనర్స్ ను మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని, దీంతో చాలా మంది పెన్షనర్లు ఒత్తిడితో మరణిస్తున్నారని అన్నారు. పెన్షనర్లను మానసికంగా ఇబ్బంది పెడుతూ వారి మరణానికి కారణమైన ప్రభుత్వ తీరు సరికాదని, వెంటనే మార్చుకోవాలని అన్నారు. జూలై 2023 నుండి అమలు చేయాల్సిన నూతన పిఆర్సీ ని ఇప్పటి వరకు నివేదిక తెప్పించుకోకుండా వాయిదా వేయడం సరికాదని, నూతన పిఆర్సీ ని ప్రకటిస్తూ జూలై 2023 నుండి వెంటనే అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను సత్వరమే మంజూరు చేయాలని ఆయన కోరారు.

# విద్యార్థులు శాస్త్రీయ వైఖరి విధానాన్ని అవలంబించాలి

## -- ఎంజెపిటిబిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ కో ఆర్డినేటర్ రాజ్ కుమార్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

విద్యార్థులు శాస్త్రీయ వైఖరి విధానాన్ని అవలంబించాలని ఎంజెపిటిబిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ కో ఆర్డినేటర్ మోతె రాజ్ కుమార్ అన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా మహాత్మా జ్యోతి బాపులే బిసి వెల్ఫేర్ గురుకులం కమలాపూర్ వద్ద ఒక సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా మారడం దేశానికి సేవ చేయడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించి చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంజేపి బిసి గురుకుల విద్యాలయాల సమన్వయకర్త మోతె రాజ్ కుమార్ శుక్రవారం కమలాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి



సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సైన్స్ ఎగ్జిబిట్లను స్థానిక ప్రిన్సిపల్ డా. తాడూరి రవీందర్ తో కలిసి పరిశీలించారు. పలువురు విద్యార్థులు సృజనాత్మకంగా, శాస్త్రీయ దృక్పథంతో చేసిన సైన్సు ప్రాజెక్టులను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సివి రామన్ చిత్ర పటానికి నివాళి అర్పించారు. తదనంతరం ఎంజేపి బిసి గురుకులాల సమన్వయకర్త రాజ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, మన ప్రాంతం నుంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎదిగిన శాస్త్రవేత్తలు భారతదేశానికి సేవ చేసేందుకు పునరంకితం కావాలని సూచించారు. పురాతన కాలం నుంచి భారతదేశం శాస్త్రీయ పునాదిని కలిగి ఉందన్నారు. ఎన్నో ఆవిష్కరణలకు మన ప్రాచీన భారతీయ శాస్త్రీయ విజ్ఞానమే పునాదులు వేసిందని గుర్తు చేశారు. సైన్స్ డే సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులు తయారుచేసిన 130 సైన్స్ ఎగ్జిబిట్లను ఆసక్తిగా గమనించి ఎంతో శాస్త్రీయంగా ప్రాజెక్టులను రూప కల్పన చేసిన విద్యార్థులను, సైన్స్ ఉపాధ్యాయులను అభినందించారు. గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జి. మంగ, ఉపాధ్యాయులు శ్రీవాణి, ఎస్. విజయ్ కుమార్, రేణుక, దీప, సైన్స్ ఉపాధ్యాయులు ఎం. సుమలత, ర్యాకం శ్రావణ్, అబ్దుల్ రషీద్, పల్లె రమేష్, చల్లూరి నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన సాన శ్రీకాంత్ (36) అనే యువకుడు మనస్థాపంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య సాన స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఏరియాలో నివాసం ఉంటూ చిరు వ్యాపారులకు డబ్బులు ఫైనాన్సు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఇటీవల కాలంలో కొంత మంది అతని వద్ద డబ్బులు తీసుకున్న వారు సక్రమంగా ఇవ్వకపోవడం ఈ మధ్యకాలంలోనే మరొక వ్యక్తి మృతి చెందడం దీనితో ఆర్థికంగా నష్టం వచ్చిమాదాల్సి వస్తుందని ఆందోళన చెంది శుక్రవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వారు తెలిపారు. మృతునికి భార్య స్వాతి, ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుని భార్య స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట సిఐ వరంగంటి రవి తెలిపారు.



# తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

జమ్మికుంట తహశీల్దార్ కార్యాలయం ముందుశుక్రవారం సిపిఐ (యం) ఆధ్వర్యంలో ధర్నా చేసి తహశీల్దార్ రమేష్ బాబు కు వినతి పత్రం సమర్పించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలను నిర్బంధ విధానాలతో స్వేచ్ఛ, స్వాతంత్రాలను హరించి ప్రశ్నించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే స్వేచ్ఛ వాతావరణం లేకుండా చేసిన బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించి ఎన్నో ఆశలతో ఆకాంక్షలతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తెచ్చారని, అందుకోసం ప్రజలు చేసిన త్యాగం వెలకట్టలేనిదని, పలు డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరోజ, పిట్టల సుజాత, పట్టు తిరుపతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు రఘు ఎంపిక

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



త్వరలో హిమాచల్ ప్రదేశ్ ధర్మశాల లో జరిగే జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు హుజూరాబాద్ మండలం చెల్పూర్ కు చెందిన ఉపాధ్యాయుడు వంతడుపుల రఘు ఎంపికయ్యారు. కాగా ఇటీవల హైదరాబాద్ లోని జింకాన గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ మాస్టర్స్ గేమ్స్ లో వంతడుపుల రఘు, 35+ సంవత్సరాల విభాగంలో పాల్గొని హైమర్ త్రోలో బంగారు పతకం, డిస్కస్ త్రో లో ద్వితీయ స్థానంలో వెండి పతకం, షాట్ పుట్ లో వెండి పతకం సాధించారు. బహుళ పతకాలు సాధించిన రఘు సుప్రీంకోర్టు న్యాయవాది గీతా చౌదరి, తెలంగాణ మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామారావు లతో పతకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ తను సాధించిన పతకాలు తన గురువు ఎంఆర్ ఖాన్ సార్ కి అంకితమని, తనను ప్రోత్సహిస్తున్న అంతర్జాతీయ క్రీడాకారుడు ప్రభుకు కృతజ్ఞతలు తెలిపారు. రఘు పతకాలు సాధించడం పట్ల పలువురు క్రీడాకారులు ఆయన అభినందించారు.

## వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

శ్రీ వాసవి అన్నపూర్ణ సేవ సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భక్తులకు, ప్రజలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సమితి బాధ్యులు మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజు భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు హరిశంకర్, నాయకులు గందె శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, నార్ల రాజేందర్, రేణిగుంట్ల సురేష్, నార్ల నారాయణ, క్యాస విజయ్, వెనిశెట్టి రమేష్, దేవి మల్లేశం, భూపతి లక్ష్మయ్య, భూపతి రాజన్న, ఎస్ఆర్ చంద్రగుప్త, తణుకు రవి, అక్కెనపల్లి శ్రావణ్, అయిత సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మక శక్తి బయటికి తీయడానికే సైన్స్ ఫెయిర్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని బయటికి తీయడానికి సైన్స్ ఫెయిర్ లు ఎంతగానో దోహదపడుతాయని జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత పాల్గొని విద్యార్థులు తయారు చేసిన ఏటీఎల్, సైన్స్ ప్రయోగాలను చూసి విద్యార్థులను అభినందించారు. ఇలాంటి సైన్సు ప్రయోగాల వలన సమాజ పురోగమనానికి సైన్స్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నల్లగొండ సదానందం మాట్లాడుతూ సైన్స్ ప్రయోగాలు విద్యార్థులలో సృజనాత్మక శక్తిని వెలికి తీసే విధంగా ఉంటుందని, సైన్స్ ప్రయోగంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు ఎం. సంతోష్ కుమార్, వి. స్రవంతి, ఎం. స్వామి, పి. పద్మ, జి. శైలజ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు

**ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రంజాన్ మాసం ఏర్పాట్లపై రివ్యూ**





పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. ప్రశాంత వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రంజాన్ మాసం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు డి.వేణు, జె.అరుణ శ్రీలతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు. షాపులను 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మసీదు దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసు కోవాలని అన్నారు. మసీదు సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, డిసిఎస్ఓ రాజేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, ఎసిపి కృష్ణ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం

**రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**ఉద్యోగ విరమణ పొందిన అధికారికి సన్మానం**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం, ఉద్యోగ విరమణ చేసిన పోలీసులు కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించిన రామగుండం ట్రాఫిక్ ఎఎస్ఐగా ఉద్యోగ విరమణ పొందిన వి.వెంకటేశ్వర్లు పదవీ విరమణ కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై ఉద్యోగ విరమణ పొందిన ఎఎస్ఐ వి.వెంకటేశ్వర్లుకి, ఆయన కుటుంబ సభ్యులకు సిపి శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు సేవ చేయడానికి పోలీస్ విధులను సక్రమంగా నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని, వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి సూచించారు. ఉద్యోగ విరమణ పొందిన పోలీసులు తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారిని ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ సంధ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్, మల్లేశం, సంపత్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బొర్లకుంట పోచలింగం, స్వామి తదితరులున్నారు.

## సహాయక చర్యల్లో పాల్గొనేందుకు బయలుదేరిన సింగరేణి ఆర్జీ I బృందం

**గోదావరిఖని, ప్రభాతవార్త.** శ్రీశైలం ఎస్ఎల్‌బిసి సొరంగం సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సింగరేణి ఆర్జీ 1 బృందం స్థానిక జిఎం కార్యాలయం నుంచి శుక్రవారం బయలు దేరి వెళ్లింది. ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1, 3ఎ, జిడికె 2, 2ఎ గనుల నుంచి 30 మంది ఉద్యోగుల బృందం శ్రీశైలం ఎస్ఎల్‌బిసి సొరంగం సహాయక చర్యల్లో పాల్గొనేందుకు జిఎం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం నుంచి బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సహాయ చర్యల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆర్జీ 1 ఉద్యోగులను అభినందించారు. సహాయక చర్యలలో పాల్గొనే ఉద్యోగులు రక్షణతో పనులను నిర్వహించాలని, రెస్క్యూ అధికారులు, సూపర్ వైజర్ల పర్యవేక్షణలో రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొనాలని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్న వారిని అభినందిస్తూ వారిని ప్రశంసా పత్రంతో అభినందించడం జరుగుతుందని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, సంక్షేమ అధికారులు గణేష్, ఇక్బాల్ షరీఫ్ పాల్గొన్నారు.



## సిఐటియు క్యాంపెయిన్ కరపత్రాల పంపిణీ



**గోదావరిఖని, ప్రభాతవార్త.** రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతన జీవోలను సవరించి, అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ మార్చి 1 నుంచి 7 వరకు జరప తలపెట్టిన క్యాంపెయిన్ విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ 2 వద్ద కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం 26వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, అదేవిధంగా 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ డ్రాఫ్ట్ కనీస వేతనాల జీవోలను సవరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే కనీస వేతనాల క్యాంపెయిన్ విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండ రాఘవరెడ్డి, కె.రాజ్ కుమార్, నారాయణ, సంపత్, వెంకన్న, శ్రీనివాస్, పరమేష్, భూమయ్య, భాస్కర్, శ్రీనివాస్, మల్లయ్య, రాజేశం, పోచయ్య పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## ఎమ్మెల్యేకు ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు నెలకంటి రాము శుక్రవారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మికు లకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సిఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీలోని ఆర్ఎఫ్‌సిఎల్ కార్యాలయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజ్ కుమార్, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్, హోటల్ శంకర్, మల్లేష్, రమేష్ రెడ్డి, ఎరుకల అంజి, దాత శ్రీనివాస్, దూస రాజేష్, జనగామ శ్రీనాథ్, సొల్లు కుమార్, శ్రీనివాస్, తరుణ్, మరి కుమారస్వామి, శ్రీనివాస్, ఆనంద్, జస్వంత్, బిక్షపతి, ఫిరోజ్ తదితరులున్నారు.

## సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సాధించిన ఘనత టిబిజికెఎస్‌దే



**కయైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.** సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సాధించిన ఘనత టిబిజికెఎస్‌దేనని యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. టిబిజికెఎస్ యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ యూనియన్లకు చెందిన నాయకులు ఎస్.రామచంద్ర రెడ్డి, కైశెలోజు రాకేష్, గడమల్ల సంపత్ కుమార్, జాడి ఫణీంద్ర, బింగి శ్రీకాంత్, సంతోష్, అజయ్, చందర్, కె.సుజిత్, బత్తుల మనోజ్ కుమార్, ఎం.ఉదయ్, కొంత మంది కార్మికులు యూనియన్‌లో చేరారు. శుక్రవారం టిబిజికెఎస్ ఆర్జీ 2 కార్యాలయంలో వారికి యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘంగా టిబిజికెఎస్ 70కి పైగా హక్కులను సింగరేణి కార్మికులకు సాధించిందని, అంతేగాకుండా కోలిండియాలో లేని విధంగా 18 అదనపు హక్కులను, కారుణ్య నియామకాలు, ప్రమాదవశాత్తు చనిపోతే 20 లక్షల మ్యాచింగ్ గ్రాంట్, విధులలో ఉండి చనిపోతే 15 లక్షలు, 10 లక్షల ఇంటి రుణానికి వడ్డీ తిరిగి చెల్లింపు, సంక్రాంతి, అంబేద్కర్ జయంతికి పిహెచ్‌డిలు, మహిళా కార్మికులకు ఉద్యోగ అవకాశం, వికలాంగులకు ఉద్యోగ అవకాశం, 1శాతం విద్యుత్ ఛార్జీల రద్దు, ఎసిలకు ఉచిత విద్యుత్, 34 డెసిగ్నేషన్ల క్యాడర్ స్కీమ్, ఇలా ఎన్నో సమస్యలను గుర్తింపు కార్మిక సంఘంగా టిబిజికెఎస్ సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి చంద్రయ్య, కేంద్ర కమిటీ సభ్యులు సురేందర్, రవితేజ, వకీలుపల్లి ఫిట్ కార్యదర్శి వెంకటేష్, ఎస్ అండ్ పిసి నాయకులు శ్రీనివాస్, రమేష్, తిరుపతి, శ్రీనివాస్, రాంచరణ్, లెనిన్, నారాయణ రెడ్డి తదితరులున్నారు.

## కస్తూర్బాలో ఘనంగా సైన్స్ డే వేడుకలు



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం కస్తూర్బా బా పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, రంగవల్లుల పోటీలు, క్విజ్ పోటీలు, ప్రముఖ శాస్త్రవేత్తలు, ఆవిష్కరణలు, సైన్స్ అంశాలపై వకృత్వ పోటీలు, సైన్స్ లాబోరేటరీ మెటిరియల్, ఉపకరణాల వినియోగం, విద్యార్థులచే తయారు చేయబడిన ఎగ్జిబిట్స్ ప్రదర్శన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ స్వప్న మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ కీలకమైందని, కష్టపడి చదివి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి పొన్నం సునీత, సైన్స్ ఉపాధ్యాయులు తోట రాధిక, వెంగళ విజయ లక్ష్మి తదితరులున్నారు.

## అంతర్గం పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీల నిర్వహణ



**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా అంతర్గాం ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం చాలా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సింగు సత్తయ్య గారు విద్యార్థులను ఉద్దేశించి మానవ జీవనానికి సైన్స్ యొక్క ప్రాముఖ్యత గూర్చి విడమర్చి చెప్పారు. సైన్స్ లేని రోజు జీవితం అంధకారమయం మయమే అని వివరణాత్మకంగా తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు మరియు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ సింగు సత్తయ్య గారు, సీనియర్ ఉపాధ్యాయులు చీటి భూపతిరావు, ఉపాధ్యాయులు బాలే సరోజ, ఎర్రోజు అనిత, రజనీకర్ రెడ్డి, రాజేందర్, శరత్, ఫిజికల్ డైరెక్టర్ కొండ పలుకుల కోటేశ్వర్ రావు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శుభాభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ చైతన్య లో ఘనంగా సైన్స్ ఫేర్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: .**

జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఘనంగా సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాధురి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్స్ సైన్స్ యొక్క ప్రాముఖ్యత గురించి చక్కగా వివరించారు. విద్యార్థులు తయారు చేసుకోవచ్చిన సైన్స్ ప్రాజెక్ట్స్ వివిధ వర్కింగ్ నమూనాలు పలువుని ఎంతగానో ఆకట్టుకున్నాయి. నమూనాలు తయారు చేసుకోవచ్చిన విద్యార్థులకు మెడల్స్, షీల్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం. రాజు, కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపల్స్ మాధురి, సచిన్, ఇన్చార్జి నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**చొప్పదండి ప్రభాతవార్త, ,**

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య సర్. సివి రామన్ ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకుడని, అతని పూర్తి పేరు చంద్రశేఖర్ వెంకట్రామన్ అని, భౌతిక శాస్త్రంలో రామన్ చేసిన సేవలకు రామన్ ఎఫెక్ట్ ను కనుగొనడంతో ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని, ఇంకా ఎన్నెన్నో రామన్ ఆసక్తి కరమైన విషయాలను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన ,కీర్తి ప్రియ, అక్షయ సంజన ,అనూష, వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ గారు విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్యాలయానికి కంప్యూటర్ వితరణ

**చొప్పదండి ప్రభాతవార్త,**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుండి రైతుల అభివృద్ధి కోసం సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి మండల వ్యవసాయ కార్యాలయానికి నూతన కంప్యూటర్ అందజేశారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైతు భరోసా, రైతు బీమా పంటల సాగు వివరాలు ఇతర ప్రభుత్వ పథకాలు ఆన్లైన్ లో నమోదు చేయడానికి వీలుగా ఉంటుందని మండల రైతుల కు ఉపయోగకరంగా ఉంటుందని ఉద్దేశంతో మండల వ్యవసాయ కార్యాలయానికి కొత్త కంప్యూటర్ సంఘం తరఫున బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, సంఘ డైరెక్టర్లు సత్తు నర్సయ్య, మంగళవారం మల్లారెడ్డి, లాంబు రాజి రెడ్డి , నాంపల్లి మల్లయ్య , బండారి కొమురయ్య, దుర్గం పద్మ, మాజీ అధ్యక్షులు గుంటి మల్లయ్య గారు కేడీసీసీ చొప్పదండి బ్రాంచ్ మేనేజర్ మనోజ్ కుమార్ , వ్యవసాయ మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ గారు మరియు వారి సిబ్బంది, సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, సిబ్బంది మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు

## విద్యార్థులకు ప్రయోగాత్మక విధానం ఎంతో అవసరం



**ముత్తారం, ప్రభాతవార్త.**

జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి విద్యార్థులకు ప్రయోగాత్మక విధానం ఎంతో అవసరమని ఖమ్మంపల్లి జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు దాశరథి రాంబాబు అన్నారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి జడ్పిహెచ్ఎస్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగావిద్యార్థులచే తయారు చేయబడిన ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చెందేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య, ఉపాధ్యాయులు సునీల్‌తోపాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



## మల్యాల లో ఘనంగా టైలర్స్ డే



**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల మండల కేంద్రంలో శుక్రవారం టైలర్స్ డే ను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మల్యాల పట్టణ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కత్తిరించి సంబరాలు నిర్వహించారు, కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ నాయకులు బాలే సంజీవ్, రామగిరి మురళి, మాడిశెట్టి నగేష్, కొక్కు ల అశోక్, దుంపటి నరేష్, రామగిరి గౌరయ్య, చిలువేరి గంగాధర్, సత్యం కనకయ్య రాపర్తి సత్తయ్య శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**చొప్పదండి ప్రభాతవార్త,**



మండలంలోని రాగంపేట అనుబంధ గ్రామం బీరం రాజయ్య పల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి పాముకాటుతో మృతి చెందగా మృతదేహం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సుంకె శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ మల్లారెడ్డి పొలం పనులకు వెళ్లి పాముకాటుతో మృతి చెందడం చాలా బాధాకరమని విచార వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి మండలంలోని జడ్పీహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు సందర్భంగా పాఠశాలలో సైన్స్ కు సంబంధించిన ముగ్గుల పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు మరియు సైన్స్ పరికరముల ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు మరియు సైన్స్ కు సంబంధించిన క్విజ్ పోటీ నిర్వహించారు అనంతరం సివి రామన్ భారతీయ శాస్త్రవేత్త అని ఆయన ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు తెలియజేశారు 1930 సంవత్సరంలో సివి రామన్ గారు నోబెల్ బహుమతి పొందారని 1954 సంవత్సరంలో భారతరత్న బిరుదు పొందారని తెలియజేశారు సివి రామన్ గారి రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ తర్వాత ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 నుండి జాతీయ సైన్స్ డే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి మాధవరపు శారద సముద్రాల అంజయ్య సంఘం పట్ల సురేందర్ బండపల్లి మల్లికార్జున్ సుంకే ఉమాదేవి సీఆర్పీలు సురేందర్ రమేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

వేములవాడ వార్త

# గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

చందుర్తి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని చందుర్తి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కే, వేదచారి అన్నారు, చందుర్తి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలం లోని పేద ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తామన్నారు, ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆస్పత్రిలో అందుబాటులో ఉంటూ సేవలందిస్తామన్నారు, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు, గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అనుపురం ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

వేములవాడ రూరల్ ప్రభాతవాజ



జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం అనుపురం ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ క్విజ్ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ పరికరాల ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు సైన్స్ మీద పరికరాలు తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి విట్టల్ మాట్లాడుతూ సైన్స్ అనేది మన నిత్యజీవితంలో రోజు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందనీ, సైన్స్ వల్లనే మనం ఇంత ప్రగతి సాధించామని, విద్యార్థులు సైన్స్ టెంపర్ తో ఆలోచించి నూతన ఆవిష్కరణ లు చేయాలని ఉద్బోధించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ దేవేందర్, కామెనిరవీందర్, ఆర్ కవిత, బి రమేష్, మానవాడ శంకర్, ఏఎన్ రమేష్ ,కే రజిత, ఏం లక్ష్మీనారాయణ, నికిత , విద్యార్థులు పాల్గొన్నారు

# నూతన పార్కును ఆస్వాదిస్తున్న భక్తులు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



వేములవాడ: దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు ఏర్పాటుచేసిన నూతన పార్కులో భక్తులు పట్టణవాసులు పార్కును ఆస్వాదిస్తున్నారు రాజన్న దర్శనం చేసుకొని నేరు గా పార్క్ లోకి వచ్చి పార్కును ఆస్వాదిస్తున్నారు సుందరమైన పార్కును ఏర్పాటు చేసినందుకు వేములవాడ మున్సిపల్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు భక్తులు, పట్టణ వాసులు తెలియజేస్తున్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు

చందుర్తి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



చందుర్తి మండలం ఎన్గల్, నర్సింగాపూర్, బండపల్లి సనుగుల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు సీ, రామరాజు జిల్లా అధ్యక్షులు సిలివేరి సంపత్ కుమార్ ప్రధానోపాధ్యాయులు సునీతరాణి, జితేందర్, ముఖేష్ హాజరై మాట్లాడుతూ భారతదేశంలోని సైన్స్ రంగంలో మొదటి నోబుల్ ప్రైజ్ పొందిన ఘనత సివి రామన్ కు దక్కిందన్నారు, సముద్రపు నీళ్ల నీలిరంగులో కనబడడానికి గల కారణాన్ని అన్వేషించి రామన్ ఎఫెక్ట్ ద్వారా కాంతి పరిక్షేపణం చెందడం వల్ల నీలిరంగుగా కనిపిస్తుందని తక్కువ ఖర్చుతో 200/రూపాయల పరికరాల తోటి ప్రయోగం ద్వారా నిరూపించడం జరిగిందన్నారు, సామాన్య జనానికి సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి ప్రజల కోసం సైన్స్! ప్రగతి కోసం సైన్స్!! స్వాలంబన కోసం సైన్స్!!! అనే నినాదంతో పనిచేస్తున్న ఏకైక సంస్థ జన విజ్ఞాన వేదిక అని అన్నారు, సైంటిస్టు రామన్ ఎఫెక్ట్ ద్వారా కాంతి పరిక్షేపం చెందుతున్న అని నోబెల్ ప్రైజ్ పొందిన సివి రామన్ ప్రయోగం విజయవంతమైన రోజుగా నేషనల్ సైన్స్ డే జరుపుకుంటున్నామన్నారు, ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు శ్రీరాముల నరేందర్, ఎడ్ల కృష్ణ చైతన్య, సుస్మిత, వీరగోని చైతన్య గౌడ్, బాల్ రెడ్డి,, జాకీర్ మహేష్,భూపతి,ఈగ శ్రీనివాస్, అనిత కవిత, కట్టుపల్లి ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ పై అవగాహ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



మార్చి 5వ తేదీ నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్న సందర్భంగా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ఎన్ అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కష్ట పడి చదువుకొని విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.

కష్ట పడి చదువుకొని విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదిగాలనిప్రధానోపాధ్యాయుడు అంచ శివకుమార్ రెడ్డి అన్నారు. కొనరావుపేట తెలంగాణ మోడల్ స్కూల్లోజాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంతో సైన్స్ ఎంతో ముడిపడుందని అన్నారు. ప్రతి రోజూ మన జీవితంలో సైన్స్ యొక్క ఉపయోగాలను అధ్యయనం చేస్తూ సైన్స్ అభివృద్ధికి మరింత తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం వేములవాడ లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఒకరికి ఒకరు స్వీట్స్ తినిపించుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ సింగర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని టైలర్స్ అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే టైలర్స్ వారికీ ఈ మధ్య కాలంలో రెడీమేడ్ దుస్తుల వలన చాలామంది వృత్తిని కొనసాగించ లేకపో తున్నారని అలాగే పలు షాపింగ్ మాల్స్ యజమాన్యం కూడా కొందరితోని కుమ్మక్కై టైలరింగ్ వారికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, అలాగే వేములవాడలో టైలర్స్ కుట్టుకునే వారు చాలా బీదవారుగా ఉన్నారని వారికి రాబోయే రోజులలో ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్స్ ఇప్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు, ఈ కాం ్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వాసం భూమేష్, క్యాషర్ ఖాజా నహీముద్దీన్ (పాషా ) ప్రధాన కార్యదర్శి కోడం సురేష్, ఉపాధ్యక్షురాలు గుడుసెల ఆశ, సంయుక్త కార్యదర్శి అన్నే సంగీత, సహాయ కార్యదర్శి నాగుల సురేష్, ప్రచార కార్యదర్శి శ్రీపతి సతీష్, కార్యవర్గ సభ్యులు గణేష్, మోహన్, భాగ్యశ్రీ, మధుమిత , లహరి, వేముల వజ్రమ్మ తోపాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# తొలి ప్రసవం కోసం వెళ్ళిన గర్భిణీ మృతి

కొనరావుపేట ప్రబాత వా ర్త:

తొలి ప్రసవం కోసం వెళ్లిన ఓ గర్భిణీ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వంకాయల పద్మ నాగయ్య కూతురు సోనిని 10 నెలల క్రితం కోనరావుపేట మండలంలోని పల్లి మక్తా గ్రామానికి చెందిన సిద్రవేణి బాబుతో 10 నెలల క్రితం వివాహం చేశారు. కాగా సోని తొమ్మిది నెలల గర్భవతి కావడంతో ప్రసవం నొప్పులు రావడంతో బుధవారం రోజున వేములవాడ ఏరియా ఆసుపత్రికి వెళ్లారు. ఆరోజు వైద్యులు అందుబాటులో లేరని తెలియడంతో అదే రోజు తిరిగి తల్లిగారి గ్రామమైన కొండపూర్ కు వచ్చారు. గురువారం ప్రసవం కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి పల్లి మక్త ఆశ వర్కర్ కనకలక్ష్మిని తీసుకొని వేములవాడ ఏరియా ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షిస్తున్న సమయంలో ఫిట్స్ రావడంతో కరీంనగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి తల్లి బిడ్డ ఆరోగ్యం విషమంగా ఉందని హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు అక్కడ పరీక్షించిన వైద్యులు కడుపులోనే పాప చనిపోయిందని తల్లిని బతికించే ప్రయత్నం చేస్తామని చెప్పి ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ చేసిన తర్వాత తల్లి కూడా మృతి చెందడంతో పల్లిమక్త గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి తొలి కాన్పులో తల్లి బిడ్డ మృతి చెందడం తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు పూర్తి వివరాలు పోస్టుమార్టం తర్వాత తెలుస్తాయని వైద్యులు చెబుతున్నారు.

# వీర్నపల్లి మండల సంస్కృతి కళాకారుల సంఘం


వీర్నపల్లి ప్రభాత వార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కళాకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వీర్నపల్లి మండల తెలంగాణ సాంస్కృతిక శాఖ మండల అధ్యక్షులు నేరల్ల ముత్యం పత్రిక ప్రకటనలో తెలిపారు శుక్రవారం రోజు మండలంలోని ఉద్యమ కళాకారుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా తమ డిమాండ్లను రాసి పంపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు పార్టీ ప్రచార మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అందుకే ఉద్యమ కళాకారులతో కలిసి పోస్ట్ కార్డు ఉద్యమం చేస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో దర్శనాల లింబాద్రి, భూత అంజయ్య, బోయిని రవి, వీటూరి సతీష్, దేవయ్య, నాగరాజు, జనార్ధన్, పర్శరాములు, చంద్రమోళి, గణేష్, అన్నారం జనార్ధన్, జంగం అంజయ్య, దాసరం నారాయణ, దేశారాజు సత్తయ్య, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో జాతీయ సైన్స్ దినోత్సవం

ఇల్లంతకుంట,ప్రభాతవా



మ్తండల కేంద్రములో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు వాణిని కేతన్ లో శుక్రవారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. సర్ సి. వి. రామన్ గొప్పతనం గురించి, ప్రాముఖ్యత గురించి ఉపన్యాస మరియు సైన్స్ క్విజ్ పోటీలను విద్యార్థులు లకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. ప్రేమలత మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త సర్ సివి రామన్ అన్నారు . ఆయన సేవలు ఆదర్శంగా తీసుకొని అందుబాటులో ఉన్న వస్తువులతో సృజనాత్మకమైనటువంటి ఆలోచనలతో ప్రయోగాలు చేస్తూ, శాస్త్రవేత్తలుగా దేశానికి సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న సైన్స్ ను నిత్యజీవితంలో ఉపయోగించి సైంటిఫిక్ టెంపర్ పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారి మృతికి కారణమైన వ్యక్తికి జైలు శిక్ష

గంభీరావుపేట, ప్రభాతవార్త

:అతివేగంగా ఆటో నడిపి చిన్నారి మృతికి కారణమైన ఆటో డ్రైవర్ కి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ. 4100 జరిమానా విధిస్తూ సిరిసిల్ల అదనపు ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్ కావేటి సృజన శుక్రవారం తీర్పు వెలువరచినట్లు స్థానిక ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన గుగులోతు సంజన (7) తన ఇంటి ఎదుట నిలబడి వుండగా మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ లింగంపల్లి శ్రీనివాస్ అతి వేగంగా వచ్చి ఢీకొనడంతో సంజని మృతి చెందింది. జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ఆటో డ్రైవర్ లింగంపల్లి శ్రీనివాస్ రిమాండ్ కి తరలించారు. తధానంతరం కోర్టు నందు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్షతోపాటు జరిమానా విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సైన్స్ దినోత్సవ వేడుకలను పట్టణంలోని శ్రీ సిద్ధార్థ పాఠశాలలను విద్యార్థులు పలు రకాల సైన్స్ పరికరాలను తయారుచేసి ప్రదర్శనను పాఠశాలలో నిర్వహించారు అనంతరం పలు పాఠశాల విద్యార్థులు తిలకించి అభినందించారు. శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ టీచర్ల ఆధ్వర్యంలో విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు తయారుచేసి పాఠశాలలో సైన్స్ టీచర్లకు అందజేశారు. వైవిధ్యంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం.... సిరిసిల్లలోని జెడ్పిహెచ్ఎస్ అంబేద్కర్ నగర్ పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం అత్యంత ఘనంగా మరియు వైవిధ్యంగా జరిగింది. పాఠశాలలోని 50 మంది విద్యార్థులు ఈ వైజ్ఞానిక దినోత్సవం లో జరిగిన సైన్స్ ఫెయిర్ లో వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ తయారుచేసి పాల్గొన్నారు. ఈ సైన్స్ ను అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించారు. అంతేకాకుండా సైన్సులో అత్యంత కీలకమైనటువంటి వివిధ అంశాల యొక్క చిత్రపటాలను పాఠశాలలోని స్టేజ్ పైన, వరండాలలో వర్ణ భరిత చిత్రాలుగా అద్భుతంగా వేసి ఆకర్షించారు. అనంతరం జరిగిన సభా సమావేశంలో విద్యార్థులు సైన్స్ దినోత్సవ నేపథ్యాన్ని తమ ఉపన్యాసాల ద్వారా వివరిస్తూ వివిధ వైజ్ఞానికుల జీవిత చరిత్రను, సైన్స్ లో వారి యొక్క ప్రాతినిధ్యాన్ని, మానవాళికి సైన్స్ ఏ విధంగా ఉపయోగపడుతుందో ఉపన్యాసాల్లో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ పొలాస మల్లేశం గారు ఈ కార్యక్రమాన్ని వెనుకుని నడిపించినటువంటి బయోసైన్సు ఉపాధ్యాయురాలు శ్రీమతి సామల రమాదేవి గారిని ప్రశంసిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బయోసైన్ ఉపాధ్యాయురాలు శ్రీమతి రమాదేవి గారు తమ సొంత ఖర్చులతో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐత సత్యనారాయణ ,గూడూరు రవికుమార్, పర్కాల రవిందర్, శ్రీమతి సిహెచ్ రమాదేవి గార్లు మరియు విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు నెహ్రు నగర్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రయోగాలను తయారుచేసి ప్రదర్శించారు. అనంతరం నోబెల్ బహుమతి గ్రహీత చంద్రశేఖర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యరేఖ ఘనంగా సత్కరించారు .

# ఆర్థిక క్రమశిక్షణ పాటించండి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త

పతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ రావు పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు లీడ్ బ్యాంక్ ఆద్వర్యంలో ఆర్థిక వారోత్సవాల్లో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లోని మహిళా ఉద్యోగులకు తెలివిగా నడుచుకోండి ఆర్థిక క్రమశిక్షణ పాటించండి అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ రావు మాట్లాడుతూ ప్రతి నెలా వచ్చే వేతనాలను సరైన విధంగా ఖర్చు చేయాలని సూచించారు. వేతనం నుంచి డబ్బులు పొదుపు, వివిధ ప్రభుత్వ సెక్యూరిటీ ల్లో డిపాజిట్ చేయాలని సూచించారు. దీంతో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావు అని పేర్కొన్నారు. అనవసర ఖర్చులు పెట్టకూడదని తెలిపారు. బ్యాంకుల నుంచి తీసుకునే రుణాల ఈఎం ఐలు క్రమం తప్పకుండా చెల్లించాలని సూచించారు. అలాగే సోషల్, ఇతర మీడియాల్లో వచ్చే ఆర్థిక ప్రకటనలు నమ్మి పెట్టుబడి పెట్టవద్దని తెలిపారు. ఫోన్ ద్వారా ఎవరికీ మీ బ్యాంక్ వివరాలు చెప్పకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ కౌన్సిలర్ వెంకటరమణ, గ్రీన్ నీడిల్ సీనియర్ హెచ్ఆర్ మేనేజర్ ఫణి కుమార్, హెచ్ఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

# కుటుంబానికి పూర్తి సమయం కేటాయించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు తమ పూర్తి సమయాన్ని కుటుంబానికి కేటాయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించి హౌసింగ్ పీడీ బీ చిన్నయ్య, డీ సెక్షన్ సూపర్ఇండెంట్ జావీద్ అహ్మద్ శుక్రవారం ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇద్దరికీ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, వారు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం అధికారులు మాట్లాడారు. బొమ్మెన చిన్నయ్య వర్క్ ఇన్స్పెక్టర్ గా 1984లో విధుల్లో చేరారని, విధి నిర్వహణలో భాగంగా ప్రమోషన్ పొందుతూ 28.12 2024న పీడీ హౌసింగ్ గా రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చారని, దాదాపు 43 నెలలు పాటు సుదీర్ఘంగా తన సేవలు అందించారని పేర్కొన్నారు. జావీద్ అహ్మద్ 1995లో జూనియర్ అసిస్టెంట్ గా విధుల్లో చేరారని, 2021 లో తహసిల్దార్ గా పదోన్నతి పొందారని, ఆగస్టు2023లో జిల్లాకు వచ్చారని, డీ సెక్షన్ సూపర్ఇండెంట్ గా విధులు నిర్వర్తించారని. 29 ఏండ్ల 2 నెలల పాటు తన సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాధాభాయ్, రాజేశ్వర్, సీపీఓ శ్రీనివాసాచారి, ఏఓ రాం రెడ్డి ఆయా శాఖల ఉన్నతాధికారులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో 13 మేకపిల్లలు మృతి



గంభీరావుపేట, ప్రభాతవార్త:

వీధి కుక్కల దాడిలో 13 మేకపిల్లలు మృత్యువాతకు గురైన సంఘటన శుక్రవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని నర్మాల గ్రామానికి చెందిన ఒరగంటి వెంకట కి చెందిన మేకల మందపై వీధి కుక్కలు దాడి చేశాయి. దీంతో 13 మేక పిల్లలు మృత్యువాత గురయ్యాయి. దాదాపు లక్ష రూపాయల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

బుగ్గారం ప్రభాతవార్త 28

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం గోపులాపూర్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీనృసింహ



స్వామి 13 వ వార్షిక మహోత్సవం 3వ తారీకు ఉదయం 8 గంటలకు పూజ హోమ కార్యక్రమాలు 4 తారీకు ఉదయం 9:30 నుండి స్వామివారి కళ్యాణ మహోత్సవం అన్న ప్రసాదములు సాయంత్రము 4 గంటలు ఎడ్లబండ్ల పోటీలు స్వామివారి రథోత్సవం ఘనంగా నిర్వహించబడతాయి నరసింహస్వామి ఆశీస్సులు పొందగలరని ఇదే మా ఆహ్వానం ఆలయ కమిటీ గోపులాపూర్

## పాఠశాల అభివృద్ధికి ప్రవాస భారతీయుడి విరాళం

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని రాపల్లి జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధి కోసం మైక్ సెట్, కుర్చీలు మరియు ఇతర అభివృద్ధి పనుల కోసం గ్రామానికి



చెందిన ప్రవాస భారతీయుడు నెమురు గొమ్ముల సందీప్ రావు(యు ఎస్ ఏ) 30 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని వారి తాత నెమురుగొమ్ముల రంగారావు ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందని జన్మభూమికి ఎంత చేసిన తక్కువేనని విద్యార్థుల అవసరముల నిమిత్తం వారి యొక్క ఉన్నత చదువుల కోసం అందజేశానన్నారు. ఈ కార్యక్రమంలో నెమురు గోమ్ముల విద్యాసాగర్ రావు, కాంతారావు, డీలర్ మల్లేశం, ఉపాధ్యాయులు ఏ నరేందర్, సిహెచ్ పి శ్రీనివాసరావు, బి జగన్మోహన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## లోత్తునూరులో ఎడ్ల బండ్ల పోటీలు

గొల్లపల్లి ప్రభాతవార్త :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గొల్లపల్లి మండలంలోని లొత్తునూరు గ్రామంలో మూడవ రోజు శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల పోటీలను నిర్వహించగా ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి ,గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు జారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ పోటీలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ పోటీలో దూర ప్రాంతాల నుండి సుమారు 15 ఎడ్ల బండ్లు పోటీలలో పాల్గొన్నారు పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొదటి బహుమతి దెబ్బటి సాయి వెంకట్ సీతారాంపల్లి గెలుపు పొందారు వారికి పావు తులం బంగారాన్ని దాత ముస్కు నిశాంత్ రెడ్డి, రెండవ బహుమతి మాదాసు వెంకట శివ పది తులాల వెండి దాత తాండ్ర ప్రశాంత్, మూడో బహుమతి షేక్ అయాన్ తిరుమలాపూర్ దాత ఒరగంటి మల్లేష్ నాలుగు తులాల వెండి విజేతలకు దాతలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్కు నిశాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ , మాజీ సర్పంచ్ బోనాల రత్నయ్య ,రేగొండ సత్యనారాయణ, పుట్టపాక సత్యం, పొన్నం స్వామిగౌడ్,ఆకుల సుమన్,ఎన్ లక్ష్మీకాంతం, శ్రీనివాస్, తిరుపతి ,శేఖర్,మల్లేశం, సత్తయ్య పాల్గొన్నారు



## కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా నర్సయ్య

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఏఐటియుసి అనుబంధ సంఘం టీఎస్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మూడవ జిల్లా మహాసభలో పెగడపల్లి మండలం కీసలాటపల్లి గ్రామానికి చెందిన మల్లారపు నరసయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా సుంకె ప్రకాష్ ఆత్మకూర్ రాజేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మచ్చ అంజయ్య ఎన్నికయ్యారని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ తెలిపారు వీరి ఎన్నిక పట్ల శనిగరపు ప్రవీణ్ ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాచర్ల సురేష్ సిగిరి రాజ్ కుమార్ లింగంపల్లి కొమురయ్య కొత్తపెల్లి సత్యం హర్షం వ్యక్తం చేశారు

## ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ.

ధర్మపురి ప్రభాతవార్త

త్వరలో ఎస్ఎస్సి విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తుండగా పరీక్షల



నిర్వహణ కోసం మండల విద్యాధికారిణి సీతాలక్ష్మి శుక్రవారం మండలంలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి వాటిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నిచర్ తదితర మౌలిక వసతులను పరిశీలించి ఎస్ఎస్సి బోర్డు కు నివేదికను అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు

## బుగ్గారం పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఏసిజిఈ

బంగారం ప్రభాతవార్త 28

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో వచ్చే నెలలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో భాగంగా శుక్రవారం



బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ (ఏసిజిఈ) గంగాధర్ పరిశీలించారు. సి ఎస్, డి ఓ గదిలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డికి సూచించారు. పరీక్ష కేంద్రం లో ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడం లో భాగంగా జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు

## మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు.

ధర్మపురి ప్రభాతవార్త

ధర్మపురి మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకల్ని శుక్రవారం మేరు సంఘం సభ్యులు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ కులవృత్తిని కొనసాగిస్తున్న సీనియర్ సిటిజన్లైన కొత్తకొండ రాములు, రాపర్తి రాములు , కొత్తకొండ నర్సయ్యలను పలువురు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘ కార్యవర్గ సభ్యులు రాపర్తి మహేందర్ కొత్తకొండ రాజ్ కిరణ్ , రామగిరి నరేష్ , గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు"

ధర్మారం ప్రభాతవార్త

ధర్మారం మండల ధర్మపురి కేంద్రంలోని మేర సంఘం టైలర్ వృత్తిదారులను సన్మానిస్తూ స్థానిక సతీష్ టైలర్ షాప్ లో అలయన్స్ జిల్లా 258 రీజినల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా "టైలర్స్ డే" వేడుకలు జరుపుతూ, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అమెరికా దేశంలో 1819లో జన్మించిన విలియమ్స్ హౌ అతి చిన్న వయసులో 1845లో కుట్టు మిషన్ ను రూపొందించి ఫిబ్రవరి 28న ప్రపంచానికి అంకితం ఇచ్చారు. ఇదే రోజున "ప్రపంచ దర్జీ కళా దినోత్సవం (టైలర్స్ డే)" జరుపుకుంటారు. ఈ సందర్భంగా మేర సంఘం అధ్యక్షులు మామిడి శెట్టి



శ్రీనివాస్ మాట్లాడుతూ జటగిరి శంకర దాసమయ్య దివ్య ఆశీస్సులతో టైలర్ వృత్తి మీద ఆధారపడి ఎంతో మంది వివిధ కులాలకు చెందిన వారు జీవిస్తున్నారు. ముఖ్యంగా మేర కుల వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న కులవృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ వృత్తి మీద ఆధారపడుతున్న పేద బలహీన వర్గాలకు ప్రభుత్వం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఆదుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మిగతా కులాలకు మాదిరిగానే చెందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు మా కులానికి కూడా వర్తింప చేసే విధంగా ఆలోచించాలని కోరారు. దర్జీ అంటే ఒకప్పుడు దర్జాగా బతికేవాడు కానీ ఇప్పుడు రెడీమేడ్ రావడం వల్ల ఆ పరిస్థితి లేదు కాబట్టి బీసీడీ నుండి బీసీఏ కు మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్యవైశ్య వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మల్యాల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ గద్దం శ్రీనివాస్ ట్రెజరీ గుంత సతీష్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా 258 జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్, సంఘం, క్లబ్ అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మహేందర్, కోశాధికారి తోడేటి మురళి గౌడ్, ఉపాధ్యక్షులు బైరి చంద్రమౌళి, బొల్లం మల్లేశం, వేముండ్ల సుభాష్, పిఆర్ఓ, సంఘం కోశాధికారి కందుల సతీష్, క్లబ్ గౌరవ సభ్యులు గుర్రం సత్యనారాయణ, సంఘం ప్రధాన కార్యదర్శి ఓదెల నరేష్, ఉపాధ్యక్షులు మామిడి శెట్టి చిన్న కొండయ్య, మామిడి శెట్టి తిరుపతి, మామిడి శెట్టి పెద్ద కొండయ్య, కందుల మల్లేష్, కొత్తకొండ నగేష్, కొత్తకొండ కిష్టయ్య, రాపర్తి గంగాధర్, ఓదెల శ్రీనివాస్, ఓదెల రమేష్, ఓదెల సంతోష్, కొట్టూరి శ్రీనివాస్, కొట్టూరి వెంకటేశం, గట్ల మధుకర్, గట్ల అంజి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాలు అదుపు. సీఐ రామ్ నర్సింహరెడ్డి.

ధర్మపురి ప్రభాతవార్త

.సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపులో ఉంటాయని స్థానిక సీఐ రాంనర్సింహారెడ్డి అన్నారు. ధర్మపురి పట్టణంలోని మజీద్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జామ మసీదులో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను శుక్రవారం సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు, మసీదులు, పబ్లిక్ తిరిగే ఇతర ప్రదేశాల్లో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలతో నేరాలు అదుపులో ఉండడమే కాకుండా నేరాలు జరిగినప్పుడు వాటిని సులువుగా ఛేదించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉదయ్ కుమార్, ముస్లిం మైనారిటీ కమిటీ నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# లక్ష్యానికి అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి చేయాలి

**అర్హులైన వారందరికి బ్యాంక్ రుణాలు**

**హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్**

**వివిధ శాఖల ప్రభుత్వ ఆర్డర్లు, ప్రొడక్షన్ పై సమీక్ష**

**హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం లక్ష్యానికి అనుగుణంగా వస్త్రం ఉత్పత్తి చేయాలని హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ సూచించారు. సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల యజమానులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల వివరాలను వెల్లడించారు. ఇప్పటిదాకా ఎంత ఉత్పత్తి చేశారో ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, సమగ్ర శిక్ష అభియాన్, మహిళా శక్తి చీరల ఆర్డర్లపై సమీక్షి ంచారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా శాఖలకు ఆయా శాఖల నుంచి సిరిసిల్ల వాసన పరిశ్రమకు అందించిన ఆర్డర్లలో 50 శాతం మార్చి 15వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా వస్త్రాల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. గతంలో తాము ఉత్పత్తి చేసిన వస్త్రాలకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని, సెస్ విద్యుత్తు బ్యాక్ బిల్లింగ్ సమస్య పరిష్కరించాలని, యంత్రాల కొనుగోలు తదితర అంశాలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ జిల్లాలోని యజమానులు, ఆసాములు, కార్మికుల్లో అర్హులైన వారందరికీ బ్యాంకుల నుంచి రుణాలు అందజేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన బకాయిలను త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆరు నెలల పాటు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనికి అనుగుణంగా సిరిసిల్లలోని పరిశ్రమ బాధ్యులు ప్రణాళిక ప్రకారం ఉత్పత్తి చేయాలని, మిగతా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ నుంచి ఆర్డర్లు పొందేలా సిద్ధం కావాలని సూచించారు. మార్కెట్ అనుగుణంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమకు సంబంధించి వివిధ సమస్యలపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల సమీక్షి ంచారని గుర్తు చేశారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆయా శాఖల ఆర్డర్లు తీసుకుని పూర్తి చేసి అందజేయాలని ఆదేశించారు. దీంతో ఇంకా ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. ఆలస్యం అయితే పరిశ్రమపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ నుంచి ముడి సరుకు పంపిణీలో ఇబ్బందులు త్వరలోనే అన్ని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జీఎం టీ.జీ.ఎస్.కో రఘునందన్, ఎ.డి టీ.జీ.ఎస్.కో సందీప్ జోషి గౌతమ్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ సాగర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

**స్పెషల్ డ్రైవ్ ద్వారా స్కానింగ్ కేంద్రాల తనిఖీ**

**డిఎంఅండ్ హెచ్ఓ. డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ క్రింద తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం1994 పరిధి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ టీం ద్వారా తనిఖీ చేస్తామని తెలిపారు. స్పెషల్ టీంలో గైనకాలజిస్ట్ ప్రోగ్రాం అధికారి, మహిళా తహశీల్దార్, మహిళా పోలీస్ అధికారి, సఖి కన్సల్టెంట్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేల జరిమానా విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ధరల పట్టిక, సరేనా రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, ఇచ్చట పుట్టబోయే బిడ్డ ఆడ మగ అని చెప్పబడదు అని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్‌తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఐఆర్‌సిఎస్ జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి.వాణిశ్రీ, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షార్చి 5 నుంచి 25 వరకు పరీక్షల నిర్వహణ**

**జిల్లాలో 23 పరీక్షా కేంద్రాల ఏర్పాటు**

**ఇంటర్ పరీక్షల నిర్వహణపై జూమ్ మీటింగ్**







**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జిల్లాలో సజావుగా జరిగేలా కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు, ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 23 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షి ంచాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, ఆర్టీసీ, విద్యుత్, పంచాయతీ, మునిసిపల్, పోస్టల్, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పై అవగాహన

**పెగడపల్లి, ప్రభాతవార్త:** పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ లో జిల్లా స్త్రీ, మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం పై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జగిత్యాల సఖి కేంద్రం ఉద్యోగిని శారద మానవ జీవితంలో శారీరక పెరుగుదల, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు కౌమార వయస్సులో తమ శారీరక మార్పులతో కూడిన పెరుగుదల, రెండు దశలు ముఖ్యమైన సమయాలు. కౌమారదశలో ఏర్పడే శారీరక మార్పులు బాల బాలికలను పెద్దలుగా పరిణితి చెందటానికి తోడ్పడతాయని, ఈ మార్పులు ఆడపిల్లలలో 9 నుంచి 18 సంవత్సరాలు , మగపిల్లలలో 12 నుంచి 21 సంవత్సరాలలో ఉంటుందని వివరించారు. మరియు బాలికలకు తమ వ్యక్తిగత శుభ్రత గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. జగిత్యాల జిల్లాలో తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సఖి కేంద్రము అందించే ఐదు రకాల సేవలు, బాలికలకు అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్స్ 181,1098, టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు.

# ప్రభుత్వ హామీలపై నిలదీయండి..

**రాబోయే ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించుకుంటా..**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నేను నిలదీయడం కాదు.. నేను మాత్రమే ఎమ్మెల్యేను కాను, నన్ను కష్టపడి గెలిపించుకున్న మీరంత ఎమ్మెల్యేలే అని హుజూరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్న మాట నియోజకవర్గంలో సంచలనం రేపింది. శుక్రవారం హుజురాబాద్ కెసి క్యాంపులోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను హామీలను నెరవేర్చాలని డిమాండ్‌చేస్తూ, వారిని నిలదీస్తే తనపై కేసులు పెడుతున్నారని, ఎన్ని కేసులు పెట్టిన హామీలు నెరవేర్చేవరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేదేలేదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని మరోసారి ప్రజల ముందు ఉంచేందుకు ప్రతి ఒక్కరు చర్చ జరపాలన్నారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా పోరాడుతానని కౌశిక్‌రెడ్డి అన్నారు. గతంలో కేసీఆర్ అమలు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని యధావిధిగా అమలు చేస్తున్నారే తప్ప.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన తులం బంగారం ఎక్కడ అమలు చేసారని, రైతులకు రుణమాఫీ అని, హుజూరాబాద్ నియోజకవర్గంలోని రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగిందా..? అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎప్పటికప్పుడు నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కూడా ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మార్చి 10వ తేది వరకు అన్ని గ్రామాల్లో వివిధ కమిటీలు వేయాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇక నుంచి రాబోయే ప్రతి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిచి తీరుతుందని, పోటీ చేసే వారిని ముందుండి గెలిపించుకునే బాధ్యత తనదేనని అన్నారు. నియోజకవర్గంలోని ఏ కార్యకర్త అధైర్యపడవద్దని, ప్రతి కార్యకర్తకు వెన్నుదన్నుగా తాను ఉంటానన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంప్రదిస్తే వారికి న్యాయం జరిగేలా చూసుకుంటానని ఆయన భరోసా కల్పించారు. కార్యకర్తలతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఎదైన ఇబ్బందులు ఉంటే తనను ఫోన్‌లో సంప్రదిస్తే వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలందరిని కలుపుకుని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తానన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

